


## అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలవండి

-మెరుగైన పునరావాసం కల్పిస్తాం
-సుక్మా జిల్లాలో 18 మంది మావోయిస్టులు లొంగుబాటు
-వారిపై రూ.39లక్షల రివార్డు

16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 28, మే 2025 16 పేజీలు



# పేటకు అత్యంత ప్రతిష్టాత్మకమైన.. విద్యా ప్రాంగణం

రాష్ట్ర వ్యాప్తంగా 20 నియోజకవర్గాలకు మంజూరు
మొత్తం మీద రూ4000 కోట్ల నిధులు
ఆర్థికశాఖ నుంచి పాలనా అనుమతులు
భావి తరాలకు ఇది ఓ వరం
ప్రభాతవార్తతో ఎంఎల్ఎ జారె

రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్

అశ్వారావుపేట-ప్రభాతవార్త

అశ్వారావుపేట నియోజకవర్గ ప్రధాన స్థానం పేటలో అత్యంత ప్రతిష్టాత్మక సమీకృత రెసిడెన్షియల్ విద్యా ప్రాంగణం పురుడు పోసుకున్నది. వీటిని యంగ్ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ బిల్డింగ్స్గా పిలుస్తారు. జీఓఆర్టి నెంబర్: 96 తేది: 27.05.2025 ద్వారా రాష్ట్రంలో మొత్తం 20 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈ సదవకాశం దక్కగా భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో అశ్వారావుపేట తో పాటు భద్రాచలం ఎస్టి నియోజకవర్గాన్ని కూడా ఎంపిక చేయడం విశేషం. ఒక్కో కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.200కోట్ల చొప్పున మొత్తం 20 ప్రాంగణాలకు రూ.4వేల కోట్ల నిధులను ఆర్థిక శాఖ విడుదల చేసింది.

యుఓనెంబర్: 30247875/ 36/ఎ1/ఈబిఎస్-4/ఎస్ఈ-2025/ తేది:26.03.2025 ద్వారా ఫైనాన్స్ విభాగం క్లియరెన్స్ ఇచ్చింది. ఎండి తెలంగాణా ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ వారు ఈ కాంప్లెక్స్ని నిర్మిస్తారు. పాలనా అనుమతులు కూడా వీరినుంచే విడుదలయ్యాయి.

2 లో..




16 లో..

# ఆదాయం ఘనం.. అభివృద్ధి శూన్యం

మేజర్ పంచాయతీలో తిష్టవేసిన కష్టాలు
ఎక్కడి సమస్యలు అక్కడే..
పారిశుద్ధ్య పనులపై పట్టింపు ఏది..?
సీజన్ సమీపించినా పట్టింపు లేని తనం
ప్రధాన రహదారిపై దుర్వాసన
చిరువ్యాపారుల అగచాట్లు
ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజలు

చర్ల : ( ప్రభాతవార్త )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వారపు సంతలలో చర్ల సంతకు ఓ ప్రత్యేకత ఉంది.ఎన్నో ఏళ్లుగా ప్రతి ఆదివారం జరిగే సంత మార్కెట్ ఉమ్మడి జిల్లాలోనే పెద్దది. ఒరిస్సా ఆంధ్ర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో చిరు వ్యాపారాలు వచ్చి చిన్న చిన్న షాపులు ఏర్పాటు చేసుకొని వ్యాపారం నిర్వహిస్తారు.సరిహద్దు చత్తీస్గఢ్ నుండి వందల సంఖ్యలో ఆదివాసీలు ఇక్కడ జరిగే వారపు సంతకు అధిక సంఖ్యలో వచ్చి తమకు అవసరమైన నిత్యవసర వస్తువులు కొనుగోలు చేస్తుంటారు.ఇలా దశాబ్దాల



2 లో..

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
వైద్యాధికారులు గ్రామాల్లో పర్యటించాలి

కొత్తగూడెం, మే 27 – ప్రభాతవార్త:

వర్షాకాలంతో వచ్చే సీజనల్ వ్యాధులను నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య శాఖ అధికారుల తో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యశాఖ అధికారులు జిల్లాలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపడుతున్న చర్యలు, తీసుకుంటున్న జాగ్రత్తలు గురించి కలెక్టర్ కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వానకాలంలో మలేరియా, ఫైలేరియా, మెదడు వాపు, డెంగీ, చికెన్ గున్యా, టైఫాయిడ్, డయేరియా, అతిసార వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. పరసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు.

## పేటకు అత్యంత ప్రతిష్ఠాత్మక విద్యా ప్రాంగణం

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రంలో యాదగిరిభువనగిరి జిల్లా ఆలేరు-భువనగిరి నియోజకవర్గాలు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట-భద్రాచలం, నిజామాబాద్ జిల్లా బాన్స్‌వాడ, నల్గొండజిల్లా దేవరకొండ-మిర్యాల్‌గూడ, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం-శేర్‌లింగంపల్లి-రాజేంద్రనగర్, నిర్మల్ జిల్లా ఖానాపుర్, మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలో మహబూబ్‌నగర్, జనగాం జిల్లా పాలకుర్తి, వికారాబాద్ జిల్లా పరిగి, సంగారెడ్డిజిల్లా పఠాన్ చెర్వు, రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ, వరంగల్ జిల్లా వర్ధన్నపేట-హన్మకొండ, కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈ పాఠశాలలు మంజూరు చేశారు. అన్ని ప్రాంతాల్లో ఇప్పటికే వీటి నిర్మాణానికి అనువైన స్థలాల ఎంపిక పూర్తయింది కూడా. అశ్వారావుపేట విషయానికి వస్తే వ్యవసాయ కళాశాల సమీపంలో జాతీయ రహదారిపై ఉన్న "సెరికల్చర్" వారి స్థలాన్ని ఈ అవసరాలకు బదలాయించుకున్నారు. అశ్వారావు పేటకు ఈ విద్యాప్రాంగణాన్ని తేవడంలో ఎంఎల్‌ఎ జారె ఆదినారాయణ చాలా శ్రమించారు. భావితరాల వారికి ఈ పవిత్ర విద్యాలయం చక్కని భవిష్యత్తుని ఇస్తుందని ఈ సందర్భంగా ప్రభాతవార్తతో ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ఆకాంక్షించారు. ఇంతటి సంస్థని సాధించిపెట్టిన ఆయనకు, ఇందుకు సహకరించిన రెవెన్యూ మంత్రికి సీనియర్ నాయకులు జూపల్లి రమేష్ ధన్యవాదాలర్పించారు.




## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి..)

వర్షపు నీటిని నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. నీరు ఎక్కువగా నిల్వ ఉన్న ప్రాంతాల్లో మలేరియా వ్యాధిని వ్యాప్తి చెందించే దోమలు పెరుగుతాయని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. అపరిశుభ్రత దృశ్య సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం లేకుండా, ప్రతి డ్రైన్ ను శుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ ను తొలగించడం, బ్లీచింగ్, ఫాగింగ్ చేయడం చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించి శుభ్రం చేయడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. శుభ్రమైన ఆహారాన్ని తినాలని, ఆకు కూరలు, కూరగాయలు వండే ముందు శుభ్రంగా కడగాలని, ఉడికించిన ఆహారాన్ని తినాలని ప్రజలకు అవగాహన కల్పించాలి. ఫీవర్ సర్వే, చేయాలని వైద్య శిబిరాల నిర్వహణ చేయాలని ఆయన తెలిపారు. అన్ని ఆసుపత్రులలో వ్యాధి నిర్ధారణ కిట్లు మరియు మందులు అందుబాటులో ఉంచాలి అని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా వున్న అన్ని పాఠశాలలో విద్యార్థులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి, నిర్వహించిన పరీక్షల వివరాలు రిజిస్టర్ లో నమోదు చెయ్యాలి. అశ్వస్తకు గురి అయిన విద్యార్థులకు తగిన వైద్యం అందించాలి. వసతి గృహాలలో కిచెన్ షెడ్ లు మరియు పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి. పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నియంత్రణపై వాట్సాప్ సందేశాలు గ్రూపుల్లో పోస్ట్ చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు సూచించారు. ఎక్కడైతే నీరు నిల్వలు ఉంటాయో అక్కడ ఇంకుడు గుంతలు నిర్మాణాలు మరియు అజోళ్ల పెంపకం చేపట్టాలి. ఈ కార్యక్రమంలో టీడీ ట్రైబల్ వెల్ఫైర్ మణెమ్మ, జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, డీసీ హెచ్ ఓ రవిబాబు, జిల్లా విద్య శాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా మలేరియా అధికారి స్పందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమోళి, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, పాల్వంచ మునిసిపల్ కమిషనర్ సుజాత, మిషన్ భగీదరా ఈ ఈ లు తిరుమలేష్, నళిని, జిల్లా అదనపు వైద్యశాఖ అధికారి జయలక్ష్మీ, జిల్లా అధికారులు, జిల్లా వైద్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తప్పనిసరిగా సప్లిమెంటరీ పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణులు కావాలి

**- ఐటీడీఏ పీవో రాహుల్**



**పాల్వంచ, మే 27 – ప్రభాతవార్త:** పదవ తరగతిలో ఫెయిల్ అయిన గిరిజన విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వేసవి సెలవులు వినియోగించుకోకుండా మీకోసం పాటుపడుతున్న ఉపాధ్యాయుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తప్పనిసరిగా సప్లమెంటరీ పరీక్షలు బాగా రాసి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం పాల్వంచలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో గిరిజన విద్యార్థులకు పదవ తరగతి సప్లిమెంట్ పరీక్షలకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కొన్ని సూచనలు ఇస్తూ క్రీడలలో పాల్గొన్నప్పుడు గెలుపు ఓటములు సహజమని ఓడిపోయినంత మాత్రాన నిరుత్సాహపడకుండా గెలుపు కోసం శతవిధాలా ప్రయత్నించాలని ఆ విధంగానే పదవ తరగతిలో ఫెయిల్ అయినంత మాత్రాన నిరుత్సాహ పడకుండా ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలను శ్రద్ధతో విని పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణులు కావాలని అన్నారు. ఏ సబ్జెక్టులో ఫెయిల్ అయ్యారో వాటికి సంబంధించిన సబ్జెక్ట్ టీచర్లను అడిగి సందేహాలను నివృత్తి చేసుకోవాలని, ఫెయిల్ అయిపోయామని ఆలోచన మనసులో పెట్టుకోకుండా ప్రతిరోజు క్రమం తప్పకుండా క్లాసులకు అటెండ్ అయ్యి ఉపాధ్యాయుల బోధిస్తున్న తీరును పరిశీలించి పరీక్షల తేదీ నాటికి పరీక్షలు కాన్ఫిడెన్స్ గా రాస్తామని దృక్పథంతో సన్నద్ధం కావాలని అన్నారు. సప్లమెంటరీ పరీక్షలకు విద్యార్థులకు బోధిస్తున్న తరగతులను ఆయన పరిశీలించి విద్యార్థులు ఏ సబ్జెక్టులలో ఫెయిల్ అయినారో ఆ సబ్జెక్టులకు సంబంధించిన పూర్తి ఇతివృత్తాలను అంశాలను విద్యార్థులు పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించి, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టిన టాయిలెట్, మరుగుదొడ్లు కరెంటు కనెక్షన్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ , పాఠశాల హెచ్ఎం బద్రు, వార్డెన్ ప్రమోద్, తెలుగు ఇంగ్లీష్ గణితం, సామాన్య, సాంఘిక శాస్త్రం సంబంధించిన సబ్జెక్టు టీచర్లు పాల్గొన్నారు.

# తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం ప్రత్యేక రైళ్లు

**- ఐఆర్‌సీటీసీ టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ కిషోర్ వెల్లడి**

**కొత్తగూడెం, మే 27 – ప్రభాతవార్త:** తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూన్ 14 వ తేదీ నుండి జూలై 13వ తేదీ వరకు రెండు ప్యాకేజీలుగా ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐఆర్‌సీటీసీ టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు.

**- ప్యాకేజీ 1: (గంగా రామాయణ పుణ్య క్షేత్ర యాత్ర)**

ఈ యాత్రలో (కాశీ)వారణాసి / అయోధ్య / నైమిశారణ్య / ప్రయాగరాజ్ / శృంగవర్పూర్ ప్రాంతాలు దర్శించవచ్చు. ఈ యాత్ర జూన్ 14 వ తేదీన ప్రారంభమై 22 వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16200, 3 ఏసీ ధర 26500, 2 ఏసీ ధర 35000 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ ,భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి ,విజయనగరం, పలాస, బరంపూర్, భువనేశ్వర్. మీదుగా. వెళ్తుంది.

**- ప్యాకేజీ 2: (ఐదు జ్యోతిర్లింగ యాత్ర):**

ఉజ్జయిని (మహాకాళేశ్వర్ - ఓంకారేశ్వర్ - త్రయంబకేశ్వర్ భీమశంకర్ - ఘృష్ణేశ్వర్). ఈ యాత్రలో మహాకాళేశ్వర్ / ఓంకారేశ్వర్ / త్రయంబకేశ్వర్ / భీంశంకర్ / ఘృష్ణేశ్వర్ / ఎల్లోరా / మోవ్/ నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు. ఈ యాత్ర జూలై 05 వ తేదీన ప్రారంభమై 13 వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14700, 3 ఏసీ ధర 22900, 2 ఏసీ ధర 29900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్,



కామారెడ్డి, నిజామాబాద్, ధర్మాబాద్, నాందేడ్, ముధ్ఖడ్, పూర్ణ మీదుగా వెళ్తుంది.

- సౌకర్యాలు...

రైలు, బస్సు, హోటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం మరియు రాత్రి భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్ అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం. ప్రతి రైలు లో 718 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినెటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు సమకురుస్తారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030712, 9281495845, 9281030749, 9281030750 లకు సంప్రదించాలని మరిన్ని వివరణలకు వెబ్సైట్ ని సంప్రధించాలని తేలిపారు.

# బదిలీపై వెళ్లిన పున్నం చందర్‌కు ఘన సన్మానం

**బోనకల్, ప్రభాతవార్త :**

బోనకల్ మండల తాసిల్దారుగా పనిచేసి ఇటీవల బదిలీ పై మహబుబాబాద్ జిల్లాకు వెళ్లిన తహసీల్దార్ పున్నం చందర్ సన్మాన సభను మంగళవారం స్థానిక సాయిబాబా కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సన్మాన సభకు హాజరైన రాజకీయ నాయకులు, అధికారులు మాట్లాడుతూ...అందరికి అందుబాటులో ఉంటూ రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం పున్నం చందర్ కృషి చేశారని తెలిపారు. అందరిని సమన్వయం చేసుకుంటూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, అందరి అధికారిగా ఆయన చెరగని ముద్ర వేసుకున్నారని ప్రశంసించారు. అనంతరం తహసీల్దార్ దంపతులను అధికారులు, ప్రజా ప్రతినిధులు, డీలర్లు, పాత్రికేయులు పలు రాజకీయ పార్టీల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. రమాదేవి, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, టీడీపీ నాయకులు గాలి దుర్గారావు, పైడిపల్లి కిషోర్



కర్నాట ర్యాంక్ కోటేశ్వరరావు మోదుగు సుదీర్ బాబు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, బంధం శ్రీను, బాణోతు కొండ, యంగల ఆనందరావు , చేబ్రోలు మల్లికార్జున్, వేమూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు లోబడి ఇండ్లు నిర్మించుకోవాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**

**కూసుమంచి, మే 27 (ప్రభాతవార్త) :**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిబంధనలకు లోబడి ఇంటి నిర్మాణం చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. మంగళవారం మండలంలోని గైగొళ్లపల్లి గ్రామంలో లబ్ధిదారులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి నిర్మాణం 400నుంచి 600చదరపు అడుగుల విస్తీర్ణంలోనే ఇళ్లు నిర్మించాలని అన్నారు. ఇంటి నిర్మాణానికి మొత్తం





నాలుగు దశలలో బిల్లులు చెల్లించడం జరుగుతుందని అన్నారు. వర్షాకాలం రానున్న నేపథ్యంలో ఇంటి నిర్మాణం వెంటనే పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి కావలసిన ఇసుక ప్రభుత్వం అందించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ఇంటి నిర్మాణానికి మేస్త్రీలు ఎక్కువ డబ్బులు డిమాండ్ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీఓ రాంచంద్రయ్య, గృహ నిర్మాణ శాఖ ఈఈ, లాల్ సింగ్ తండా, గైగొళ్లపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# ఆంధ్రా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

**- కుక్కునూరు తహసీల్దార్ రమేష్ బాబు, సీఐ రమేష్**

**బూర్గంపహాడ్ ,మే 28,ప్రభాతవార్త:**

ఆంధ్రా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కుక్కునూరు తాసిల్దార్ రమేష్ బాబు, కుక్కునూరు సిఐ రమేష్ లు తెలిపారు. గత కొన్ని రోజులుగా ఆంధ్ర సరిహద్దు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం మేరకు కుక్కునూరు తహసీల్దార్ రమేష్ బాబు, సీఐ రమేష్ లు మంగళవారం ఆంధ్ర, తెలంగాణ సరిహద్దులో అక్రమంగా ఇసుకను తవ్వకాలు సాగించిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రా ఇసుకను తెలంగాణకు అక్రమంగా తరలిస్తున్నారని, కిన్నెరసాని నది ఆంధ్రా, తెలంగాణ సరిహద్దులో ఉందని తెలిపారు. తెలంగాణలో బూర్గంపహాడ్ వైపు, ఆంధ్రాలో సీతారామనగరం వైపు హద్దులుగా ఉన్నాయన్నారు. గత వారం రోజులుగా ఈ కిన్నెనసాని నది నుండి భారీగా ఇసుకను ట్రాక్టర్లతో తరలిస్తున్నారని, అక్రమంగా ఇసుకను తరలించే వారు ఎంతటి వారైనా సహించేది లేదన్నారు. ఆంధ్రా ఇసుకను తెలంగాణలోని బూర్గం పహాడ్ నుండి అక్రమంగా ఆంధ్రాలోని ఇసుకను తరలిస్తున్నారని ఇది నేరమని తెలిపారు. తమ భూభాగం కాకపోవడంతో తెలంగాణ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఆంధ్రా



అధికారులు అక్రమ ఇసుక తరలింపుపై నిఘా పెట్టడం జరిగిందని, అక్రమంగా ఇసుకను తరలించే వారిపై కఠిన చర్యలతో పాటు, జేసీబీ, ట్రాక్టర్ల సీజ్ చేసి ఓనర్ల, డ్రైవర్ల పై కేసులు నమోదు చేస్తామన్నారు.-సమాచారం ఇవ్వండి-కుక్కునూరు సిఐ రమేష్ఆంధ్రా కిన్నెరసాని ఇసుకను తవ్వకాలు సాగించే వారిపై సమాచారం ఇవ్వాలని కుక్కునూరు సీఐ రమేష్ అన్నారు. ఆంధ్రా భూ భాగం లోని ఇసుకను అక్రమంగా తెలంగాణకు తరలింపు నేరమని, అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమ రవాణాపై 9440796608కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ల బదిలీ ఉత్తర్వులు జారీ

**- తక్షణమే విధుల్లో చేరాలి...**

**- కమిషనర్ సునీల్ దత్తు ఆదేశాలు...**

**క్రైమ్ ఖమ్మం మే 27 ప్రభాతవార్త :**

పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ల ను ఆకస్మికంగా బదిలీ చేస్తూ మంగళవారం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఉత్తర్వులు జారీ చేశారు, ఈ మేరకు ఆయన ఆదేశాలు పురస్కరించుకొని తక్షణం విధుల్లో చేరాలని పేర్కొన్నారు, జిల్లా వ్యాప్తంగా బదిలీ అయిన వారి



వివరాలు ఇలా ఉన్నాయి, ఎన్ వెంకటకృష్ణ ఖమ్మం సీసీఎస్ నుండి తల్లాడ స్టేషన్కు బదిలీ జరిగింది. అక్కడ పనిచేస్తున్న బి కొండలరావు ను ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో నియమించారు, టి ,కవిత సత్తుపల్లి నుండి వేంసూరు, ఎస్ వీరప్రసాద్ ను వేంసూర్ నుండి, ఖమ్మం టాస్క్ ఫోర్స్ బదిలీ జరిగింది, ఖమ్మం సిసిఆర్ బిలో విధులు నిర్వహిస్తున్న ఎం రవి చింతకాని స్టేషన్ కు బదిలీ చేశారు, చింతకానిలో ప్రస్తుతం విధుల్లో ఉన్న ఎస్.కె నాగుల్ మీరాను ఖమ్మం సిసిఆర్బికి అటాచ్ చేశారు, వేకెన్సీ రిజర్వులో ఉన్న కే మధు, ఖమ్మంలోని ఖానాపురం హవేలీ స్టేషన్కు, పి వెంకటేష్ ను ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్కు స్థానభ్రంశం జరిగింది , మొత్తం బదిలీ జరిగిన ఎనిమిది మంది వారి వారికి కేటాయించిన స్టేషన్లో బాధ్యతలు స్వీకరించాలని కోరారు.

## నేరాలు-దారుణాలు

# ముదిగొండలో నేడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటన



**ముదిగొండ ప్రభాతవార్త:**

ముదిగొండ మండలం యడవల్లి లో నేడు జరగనున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పున:నిర్మాణ భూమిపూజా కార్యక్రమనికి డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క హాజరు కానున్న సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించిన సిఐ మురళి, ట్రైనీ ఎస్సై హరిత, పోలీస్ సిబ్బంది.

# తెలంగాణ రైతు సంఘ మండల కార్యదర్శిగా తుళ్లూరు

**బోనకల్, ప్రభాతవార్త :**



తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శిగా మాజీ ఎంపీపీ, తూటికుంట్ల గ్రామానికి చెందిన తుళ్లూరు రమేష్ మండల అధ్యక్షుడిగా రామాపురం గ్రామానికి చెందిన కొమ్మినేని నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శిగా లక్ష్మీపురం గ్రామానికి చెందిన గుడ్డురు ఉమ, ఉపాధ్యక్షుడిగా ముష్టికుంట్ల గ్రామానికి చెందిన కందికొండ శ్రీనివాసరావు తో పాటు మరో 21 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి తుళ్లూరు రమేష్ మండల నాయకులు కిలారు సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, ఐద్వా మండల కార్యదర్శి జొన్నలగడ్డ సునీత పాల్గొన్నారు. తొలుత సంతాప తీర్మానాన్ని గుడ్డూరి ఉమ ప్రవేశపెట్టారు.

# అనుమతి లేని విత్తన విక్రయదారులపై చర్యలు చేపట్టాలి

**- నకిలీ విత్తనాలను అరికట్టాలి: సీపీఐ**

**బోనకల్, ప్రభాతవార్త :**

మండలంలో అనుమతి లేని విత్తన విక్రయదారులపై చర్యలు చేపట్టాలని, నకిలీ విత్తనాలను అరికట్టాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రజావాణి ప్రత్యేక అధికారులను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మండలం లో పదుల సంఖ్యలో ఈప్పటికే అనుమతి లేని విత్తన విక్రయదారులు గుట్టు చప్పుడు కాకుండా విత్తనాలను విక్రయిస్తున్నారని అన్నారు. దీంతో నకిలీ విత్తనాలు రైతులు కొనుగోలు చేసే ప్రమాదం ఉందని అన్నారు. వీటి పై అధికారులు తక్షణమే నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు విత్తన కొనుగోలుపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను అవగాహన కలిగించేలా వ్యవసాయ అధికారులు దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, ఏఐటీయూసీ నాయకులు చిల్లిముంత మధుబాబు, డి హెచ్ పి ఎస్ నాయకులు కె కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తజనసంద్రంగా కల్పవృక్ష సాలగ్రామ ఆశ్రమం

**-భక్తిశ్రద్ధలతో హోమాధి క్రతువులు**
**-తన్మయత్వంతో పులకరించిన భక్తజనులు**



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు కూతవేటు దూరంలో గల కోరిన కోరికలు తీర్చే స్వామిగా పేరుగాంచిన గో - గోవింద శ్రీకల్పవృక్ష నారసింహా సాలగ్రామ ఆశ్రమం భక్తులతో కిక్కిరిసింది. ఆశ్రమ నిర్వహకుడు డా.కృష్ణచైతన్య స్వామి ఆధ్వర్యంలో మంగళవారం శని జయంతి -అమావాస్యను పురస్కరించుకుని ప్రత్యేక హోమాధి క్రతువులు, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ క్రతువులలో భాగంగా ఉదయం స్వామి వారికి నవకలశ అభిషేకం, విశేష దర్శనం, నక్షత్ర నవగ్రహహోమం, శనిమూలమంత్ర హోమం,సురభి హోమం, సుదర్శన హోమం, మహాలక్ష్మి హోమం, ఆయుష్మ హోమం, మహాపూర్ణాహుతి, సంప్రోక్షణ, తీర్థం వంటి క్రతువులను వైభవోపేతంగా నిర్వహించారు. హోమాలలో పాల్గొనేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. హోమాలలో అర్చకస్వాముల మంత్రోచ్చరణాలు తన్మయత్వంతో పులకరించజేశారు. హోమం అనంతరం హోమంలో పాల్గొన్న భక్తులు హోమగుండం చుట్టూ ప్రదక్షణ గావించి ఆవు పిడకలు, నవధాన్యాలను హోమానికి సమర్పించారు. భక్తులకు హోమం నుంచి వచ్చిన విభూతి, ఇంటికి కట్టుకునే కొబ్బరికాయ ముడుపు, స్వామి వారి అభిషేక జలం వితరణ గావించారు. అదేవిధంగా మరికొందరు భక్తులు తమ కోరికలను తీర్చమంటూ స్వామి వారి చుట్టూ ప్రదక్షణలు చేసి ముడుపులు కట్టారు. స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన భక్తులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు గావించిన ఆశ్రమ నిర్వహకుడు డా.కృష్ణచైతన్య స్వామి, ఆశ్రమ యంత్రాంగానికి భక్తులు ధన్యవాదాలు తెలియజేశారు.



# డా.చల్లగుళ్ళ స్పందన వైద్యనిరతి

**-చికెన్ ఫాక్స్ వచ్చిన గర్భిణీకు సాధారణ ప్రసవం**
**-తల్లి, బిడ్డ క్షేమం**
**-వెల్లువెత్తిన ప్రశంసల పర్వం**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలోని సీఎస్ఐ చర్చి రోడ్డులో గల జీవన్ హస్పిటల్ నిర్వహకురాలు, ప్రముఖ గైనకాలజిస్ట్ డా.చల్లగుళ్ళ స్పందన తన వైద్యనిరతిని చాటుకున్నారు. చికెన్ ఫాక్స్ వచ్చిన గర్భిణీ మహిళకు చాకచక్యంగా వ్యవహరించి ప్రసవం చేసి తల్లి, బిడ్డను కాపాడారు. దీంతో పట్టణంలోని పలువురు ప్రముఖులు ప్రశంసలతో ముంచెత్తారు. వివరాలలోకి వెళితే ... విలీన మండలామైన వేలేరుపాడు తాట్కూరుగోమ్ము గ్రామానికి చెందిన తమ్మల్ల కృష్ణవేణి 8 నెలల గర్భిణీ. ఆమెకు చికెన్ ఫాక్స్ రావడంతో గతంలో భద్రాచలం పట్టణంలోని ఒక ప్రైవేట్ వైద్యశాలలో మొదటి కాన్పు సమయంలో ఆ మహిళ డాక్టర్ వద్ద ట్రీట్మెంట్ తీసుకుంది. రెండవసారి కూడా ఆ మహిళ డాక్టర్ వద్ద ఎనిమిది నెలలుగా ట్రీట్మెంట్ తీసుకుంటుండగా, కృష్ణవేణికి చికెన్ ఫాక్స్ సోకి, పురిటి నొప్పులు రావడంతో గత నాలుగు రోజుల క్రితం ట్రీట్మెంట్కి వెళితే చికిత్స చేసేందుకు సదరు డాక్టర్ నిరాకరించారు. కృష్ణవేణిని చూడకుండానే వేరే వైద్యశాలకు వెళ్లాలని చెప్పడంతో, కృష్ణవేణి బంధువులు ప్రముఖ గైనకాలజిస్ట్ చల్లగుండ్ల స్పందనను సంప్రదించారు. కృష్ణవేణిని పరీక్షించిన డాక్టర్ స్పందన కృష్ణవేణి తల్లిదండ్రులకు మొదటి కాన్పు పెద్ద ఆపరేషన్ కాబట్టి, 8 నెలల గర్భిణీకి చికెన్ ఫాక్స్ సోకడం వలన ఆపరేషన్ చేయటం ప్రమాదమని సూచించారు. ఆపరేషన్ చేస్తే తల్లి బిడ్డలకు ప్రమాదం అని వివరించడంతో, బంధువుల హామీ మేరకు డాక్టర్ స్పందన తన అనుభవానికి పెద్ద పరీక్ష అని భావించి,ఎలాగైనా తల్లి, బిడ్డ క్షేమంగా ఉండాలని, తీవ్రంగా కృషి చేసి కృష్ణవేణికి సాధారణ ప్రసవం చేసి తల్లి, బిడ్డ ప్రాణాలను కాపాడారు. మొదటి కాన్పు పెద్ద ఆపరేషన్ అయి ఉండి, రెండవసారి చికెన్ ఫాక్స్ సోకిన గర్భిణీ మహిళకు చికిత్స చేయటమంటే పెద్ద సహోపేత నిర్ణయం. ఏమైనా పొరపాటు జరిగితే తల్లి బిడ్డల ప్రాణాలకి ముప్పు వాటిల్లుతుందని వైజయంగా నిపుణులు చెబుతున్నారు. అలాంటి క్లిష్ట సమయంలో డాక్టర్స్ స్పందన సాధారణ ప్రసవం చేసి రెండు నిండు ప్రాణాలను కాపాడటం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, డాక్టర్ స్పందనకు కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో డాక్టర్ స్పందన సాధారణ ప్రసవాలు అధిక సంఖ్యలో చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రికార్డ్ సృష్టించిన విషయం విధితమే. కాగా తాజాగా ఈ సాహసోపేతమైన కాన్పుతో మరో అరుదైన రికార్డు తన ఖాతాలో వేసుకుంది.



# మారుమూల గ్రామాల్లో పర్యటించిన జోనల్ మలేరియా బృందం



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గల పెద్ద కమలాపురం గ్రామాన్ని సోమవారం సాయంత్రం జోనల్ మలేరియా ఆఫీసర్ డాక్టర్ సునీల్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ణ్ డా.నాగయ్య, వారి యొక్క టీం సందర్శించారు.ఛత్తీస్ఘడ్ రాష్ట్రానికి వెళ్లి వచ్చిన పెద్ద కమలాపురం గ్రామానికి చెందిన కంగాల రాంబాబు మలేరియా జ్వరంతో బాధపడుతుండగా, ఆయన ఇంటిని సందర్శించి కుటుంబసభ్యులతో మాట్లాడారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాంబాబు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డా.సునీల్కుమార్ మాట్లాడుతూ జ్వరం వస్తే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రక్తపరీక్షలు చేయించుకోవాలి తప్ప, మూడ నమ్మకాలతో దేవర్ల దగ్గరికి వెళ్లకూడదని సూచించారు. నీటి నిల్వలు లేకుండా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, దోమతెరలను అందరూ కట్టుకోవాలని, నీటి నిలువలను వారానికి రెండుసార్లు శుభ్రపరుస్తూ ఉండాలని కూలర్లు నీటిని తరచుగా మారుస్తూ ఉండాలని సలహాలు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా హెల్త్ సిబ్బంది ఇంటింటి సర్వే రికార్డులను, గ్రామంలో జరిగినటువంటి పోకల్ స్ప్రే రిజిస్టర్ ను, గేర్ ను పరిశీలించారు. ఇంటింటికి తిరిగి ఇంట్లో వారితో చర్చించారు.హెల్త్ సిబ్బంది యాంటి లార్వల్ సర్వే చేసిన ఇళ్లకు వెళ్లి లార్వా లను పరిశీలించారు.అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య ... మాట్లాడుతూ ..సీజీ రాష్ట్రానికి వెళ్లి వచ్చిన వారికి తప్పనిసరిగా రక్త పరీక్ష చేయాలని హెల్త్ సిబ్బందికి సలహాలు సూచనలు ఇచ్చారు. పరీక్ష చేసిన వారి యొక్క రికార్డును కూడా తయారు చేయాలని ఆదేశించారు.అలాగే లార్వా గురించి లార్వా సర్వే గురించి స్ప్రే గురించి హెల్త్ సిబ్బందికి మరియు గ్రామస్తులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రుక్మాకర్ రెడ్డి, ఏఎంవో కుమార్ స్వామి, హెచ్ఈవో అజయ్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్లు జేతురాం, ధర్మారావు, హెల్త్ సూపర్వైజర్ సాగర్, ల్యాబ్ టెక్నీషియన్ మురళి, మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ రామకృష్ణ, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.






## రామయ్య సేవలో జిల్లా అటవీ శాఖాధికారి

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని మంగళవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా అటవీ శాఖాధికారి సిద్ధార్థ్ విక్రమ్సింగ్ దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా, అర్చకస్వాములు, వేదపండితులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.



## శ్రీ సరస్వతీ శిశు మందిరిలో వైభవంగా ముగిసిన వేసవి శిబిరం


**భద్రాచలంకల్చులర్, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో ఉన్నటువంటి శ్రీ సరస్వతీ శిశు మందిర్ నందు మే 1 నుండి ప్రారంభమైన వేసవి శిబిరం మంగళవారంతో ముగిసింది. సుమారుగా 50 మంది చిన్నారులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. కోలాటం, కూచిపూడి, చెక్కభజన, కమ్యూనికేషన్స్, ఇంగ్లీష్ భగవద్గీత శ్లోకాలు మొదలగు వాటిలలో చక్కటి నైపుణ్యం సాధించారు. ఈ కార్యక్రమంలో డా.శ్రీకాంత్ చెరుకాడు ప్రముఖ దంత వైద్య నిపుణులు అమెరికా ముఖ్య అతిదిగా హాజరయ్యారు. మరో విశిష్ట అతిథి పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ... డా.శ్రీకాంత్ మారుమూల గిరిజన ప్రాంతాలలో చిన్నారులకు చేస్తున్న సేవలను కొనియాడారు. శ్రీకాంత్ రాబోయే కాలంలో శిశు మందిర్ కి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గట్టు వెంకటాచారి, కుంచాల రాజారామ్, అమరవాది శేషాచార్యులు, రాజా శ్రీనివాస్, ఆవుల సుబ్బారావు, కళ్యాణ్ కృష్ణ కుమార్, నాగేశ్వరరావు, ప్రధాని ఉపాధ్యాయురాలు గీత, విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే డా.తెల్లం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధరఖాస్తు చేసుకున్న బాధితుడికి నిధి మంజూరు అయ్యింది. ఈ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు తన క్యాంపు కార్యాలయంలో వెంకటాపురం మండలంకు చెందిన మేకల బటకమ్మ కుటుంబసభ్యులకు రూ.18,500ల విలువ గల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ బాక్సింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా మట్టపర్తి రమేష్ ఎన్నిక

కొత్తగూడెం టౌన్, మే 27 – ప్రభాతవార్త:

ఉమ్మడి ఖమ్మం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ గా మట్టపర్తి రమేష్నియమితులయ్యారు. ఈనెల 26న స్టేట్ ఒలంపిక్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్టేట్ ఒలంపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మల్లారెడ్డి సమక్షంలో తెలంగాణ బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఎన్ అశోక్ హైదరాబాద్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రతాప్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ మట్టపర్తి రమేష్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సెక్రెటరీగా ధనుంజయ్ గౌడ్ రంగారెడ్డి డిస్ట్రిక్ట్, ట్రెజరర్ గా కే కృష్ణని, ఉమ్మడి ఖమ్మం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రెటరీ గా మట్టపర్తి రమేష్ ను ఎన్నుకోవడం జరిగినది. మట్టపర్తి రమేష్ ఎన్నికవడం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్, కార్యదర్శులు పుట్ట శంకరయ్య,



క్రిస్టోఫర్ బాబు, క్రీడా సంఘాలు మరియు పుర ప్రముఖులు అభినందనలు తెలియజేసారు.

# రోస్టర్ రిజిస్టర్ తనిఖీ చేసిన సింగరేణి ఎస్టి ఉద్యోగస్తుల చీఫ్ లైజన్ ఆఫీసర్

కొత్తగూడెం, మే 27 – ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలోని ఈఈ సెల్ నందు మంగళవారం సింగరేణి ఎస్టి ఉద్యోగస్తులు చీఫ్ లైజన్ ఆఫీసర్, వారి సభ్యుల బృందం తనిఖీ నిర్వహించారు. సింగరేణి సంస్థ లోని ఎస్టి అధికారుల (ఈఈ సెల్) పదోన్నతులకు సంబంధించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈఈ సెల్ ఇంచార్జ్ ఏజీఎం మురళీధర్ రావు మాట్లాడుతూ... సింగరేణి ఎస్టి ఉద్యోగస్తుల చీఫ్ లైజన్ ఆఫీసర్, వారి సభ్యుల బృందం రోస్టర్ తనిఖీ పై సంతృప్తి వ్యక్తం చేశారని తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఎస్టి ఉద్యోగస్తుల చీఫ్ లైసన్ ఆఫీసర్ జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య, ఈఈ సెల్ ఇంచార్జ్ ఏజీఎం మురళీధర్ రావు, ఎస్టి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.భాస్కర్ రావు, జనరల్ సెక్రెటరీ బి.నాగేశ్వర రావు, కార్పోరేట్ ఎస్టి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.రామ్ బాబు, కమిటీ సభ్యులు కే.హాతిరామ్, డి.పంతులా,



బి.రాంబాబు, పర్సనల్ మేనేజర్ వై.ప్రభాకర్ రావు, డివై.పిఎం లు బి.గట్టు స్వామి, కే.సంతోష్ , సీనియర్ పిఓ గౌస్ పాష మరియు ఈఈ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాట్సాప్ చాట్‌బాట్ ద్వారా సమస్యల పరిష్కారానికి చొరవ

**- కొత్తగూడెం ఎస్ఈ మహేందర్**

కొత్తగూడెం, మే 27 – ప్రభాతవార్త:

విద్యుత్ వినియోగదారులు వాట్సాప్ చాట్ బాట్" ద్వారా కూడా తమ విద్యుత్ సంబంధిత సమస్యలను తెలపవచ్చని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి.మహేందర్ తెలిపారు.ఇందులో మొదటగా వినియోగదారులు తమ మొబైల్ నుండి వాట్సాప్ లో 7901628348 నంబర్ కు హాయ్ అని చాట్ చేయగానే హాయ్ టీజీఎన్పీడీసీఎల్ కాల్ సెంటర్ కు స్వాగతం అని వచ్చి అందులో రిజిస్టర్ కంప్లైంట్, ట్రాక్ కంప్లైంట్, చాట్ విత్ ఏజెంట్ అని వస్తుంది. అందులో రిజిస్టర్ కంప్లైంట్ ఎంటర్ చేయగానే విత్ యూనిక్ సర్వీస్ నంబర్, విత్అవుట్ యూనిక్ సర్వీస్ నంబర్, ప్రీవియస్ మెను వస్తుంది. ఇలా విత్ యూనిక్ సర్వీస్ నంబర్ ఎంటర్ చేయగానే వినియోగదారుని విద్యుత్ సర్వీస్ వివరాలు వస్తాయి. ఇలా వివరాలను ఒకే చేయగానే కంప్లైంట్ కు సంబంధించిన వివిధ రకాలు సవివరంగా మెనూలో కనపడుతాయి. అందులో కంప్లైంట్ కు సంబంధించి సబ్ టైప్ లేదా చాట్ విత్ ఏజెంట్ వస్తుంది. ఇలా ఏజెంట్ తో చాట్ చేయవచ్చు లేదా కంప్లైంట్ నమోదు చేసుకోవచ్చని చెప్పారు. కంప్లైంట్ ఐడి తో ఒక నంబర్ జెనెరేట్ అయ్యి మీ ఫిర్యాదు నమోదు చేయబడుతుంది. తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత అధికారికి నివేదించబడిందని అని వినియోగదారునికి సమాచారం రూపకంగా మెసేజ్ వెళ్తుందని తెలిపారు. అలా భవిషత్తులో కంప్లైంట్ ఐడి తో వినియోగదారుని సమస్యను ట్రాక్ చేసుకోవచ్చని చెప్పారు. కంప్లైంట్ పూర్తి అయ్యిన పిదప వినియోగదారునికి సమాచారంతో పాటు ఐవీఆర్ఎస్ ద్వారా కాల్ వెళ్తుంది. అలాగే సమస్య పరిష్కరించిన తర్వాత ఫీడ్ బ్యాక్ ఇవ్వమని అడుగుతుంది లేదా సంతృప్తి చెందని యెడల మరల కంప్లైంట్ రిఓపెన్ చేయమని అడుగుతుందని చెప్పారు. అలాగే వెబ్ సైట్ లో "వాట్సాప్ ఐకాన్ కనిపిస్తుందని ఆ ఐకాన్ క్లిక్క్ చేసుకొని చాట్ చేయవచ్చని చెప్పారు. వినియోగదారునికి ఉత్తమ సేవలు అందించడంలో భాగంగా సాంకేతికతను అందిపుచ్చుకుని సత్వర విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి వాట్సాప్ చాట్ బాట్" ఎంతో ఉపకరిస్తుందని చెప్పారు. అలాగే టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి కూడా సేవలు పొందగలరని కోరారు.

# రెండు రోజుల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

కొత్తగూడెం, మే 27 – ప్రభాతవార్త:



రెండు రోజుల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన పూర్తిచేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన, ఇంకుడు గుంతల నిర్మాణం మరియు బయోచార్ ఎరువుల తయారీపై రైతులకు అవగాహన తదితర అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలన్నారు. గ్రామ, మండల, జిల్లాస్థాయిలో 50,000 నుండి నాలుగు లక్షల రుణ సహాయం వరకు వచ్చిన దరఖాస్తుల వివరాలు స్థానిక ప్రజాప్రతినిధుల సూచనలతో అర్హుల జాబితా రూపొందించాలన్నారు. రానున్న రెండు రోజుల్లో దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి త్వరితగతిన అర్హుల జాబి తా రూపొందించాలన్నారు. ఇంకా ఎక్కడైతే ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన మిగిలి ఉన్నాయో వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జల్ సంచాయ్ జన్ భాగీ దారి కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టామన్నారు. అదేవిధంగా ఇంకా ప్రతి రైతు వ్యవసాయ క్షేత్రంలో ఫామ్ పౌండ్ నిర్మాణాలు చేపట్టే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రానున్న వర్షాకాలంలో ఒక్క చుక్క వర్షపు నీరు కూడా వృధాగా పోకుండా ఒడిసిపట్టే విధంగా ఇంకుడు గుంతల నిర్మాణాలు, ఫామ్ పౌండ్స్ నిర్మాణాలు చేపట్టాలన్నారు. దీని ద్వారా భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయని భవిష్యత్ తరాలకు నీటి ఎద్దడి లేకుండా ఉంటుందని అవగాహన కల్పించాలన్నారు. నిర్మించిన ప్రతి ఇంకుడు గుంత చుట్టూ జూన్ నెలలో ప్లాంటేషన్ చేపట్టాలన్నారు. ఇంకుడు గుంతలు చెట్టు గానుగ, మందారం వంటి మొక్కలను విస్తృతంగా నాటాలని అధికారులను ఆదేశించారు. అధికారులు రైతులకు బయోచార్ తయారీ మరియు ఉపయోగాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. బయో చార్ తయారీ కోసం గుంత త్రవ్వి దానిలో చెక్క, ఆకులు వంటివి కాల్చడం ద్వారా మంచి నాణ్యమైన బొగ్గు భవిస్తుందని వాటిని ఆవు మూత్రం మరియు పేడలో రెండు నెలలపాటు ఉంచితే మంచి ఎరువు తయారవుతుందని దీని ద్వారా భూమి సారవంతం అవ్వడమే కాకుండా ఎటువంటి రసాయనిక పదార్థాలు లేకుండా అధిక దిగుబడి సాధించవచ్చు అన్నారు. మండల, పంచాయతీ అధికారులు తమ పరిధిలోని ఓపెన్ ప్లాట్లలో ఉన్న చెట్లు తొలగించి జామాయిల్ మొక్కలు నాటాలి అన్నారు దీని ద్వారా, మరుగు మరియు పారిశుద్ధ్య కార్మికుల శ్రమ తగ్గుతుందన్నారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో ఉన్న పడిపోయిన చెట్లను ఉపయోగించి బయోచార్ పద్ధతి ద్వారా ఎరువులు తయారు చేస్తే రైతులు వారి వద్దకే వచ్చి నిర్ణీత రుసుం చెల్లించి ఎరువు ను కొనుగోలు చేస్తారని దీని ద్వారా అందరికీ ఉపయోగం చేకూరుతుందన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి

**- నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు**

చుంచుపల్లి, మే 27 – ప్రభాతవార్త:



భారతదేశ తొలి ప్రధానిగా, రాజనీతిజ్ఞుడుగా దేశ అభివృద్ధికి పునాది వేసిన దేశం మరువని దార్శనికుడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. చాచా నెహ్రూ వర్ధంతిని పురస్కరించుకొని కొత్తగూడెం విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బ్రిటిష్ పాలకుల కబంధ హస్తాల నుంచి విముక్తి పొందిన భారతదేశ తొలి ప్రధానిగా ఆయన దేశాన్ని అన్ని రంగాల్లో ప్రగతి సాధించేలా పాలన కొనసాగించారన్నారు. పంచవర్ష ప్రణాళికలను రూపొందించి దేశం అభివృద్ధిలో దూసుకుపోయే విధంగా కృషి చేశారన్నారు. నేటి బాలలే రేపటి భవిష్యత్తు అని నమ్మిన నెహ్రూ ను చిన్నారులంతా ముద్దుగా చాచా నెహ్రు అని సంబోధిస్తారని, ఆ మహనీయుడు నెహ్రూ స్ఫూర్తితో తెలంగాణలో ప్రజా పాలన కొనసాగుతుందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో నిర్వీర్యమైన రంగాలను కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో మళ్లీ అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయన్నారు. ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు స్పష్టంగా వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, టెలికాం సభ్యులు బోదాసు కనకరాజు, మైనారిటీ జిల్లా కార్యదర్శి గౌస్ పాషా, మాజీ కౌన్సిలర్స్ బాలశెట్టి సుందర్ రాజ్, తలుగు అనిల్, బాలపాసి, సుందర్ లాల్ కోరి, పోస్ట్ ఆఫీస్ వాసు, మాధవరావ్, వెంకట్ యాదవ్, జానీభాయ్, జయప్రకాష్, యూత్ కాంగ్రెస్ సభ్యులు గులాం మతిన్, కసనబోయిన రాము, శ్రీకాంత్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పరిశీలన

కొత్తగూడెం, మే 27 – ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకముగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జూన్ 2 వ తేదీన 11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుక నిర్వహణ ఏర్పాట్లను మంగళవారం జిఎం పర్సనల్ (వెల్ఫేర్, సిఎస్ఆర్) జి.వి.కిరణ్ కుమార్, జిఎం(సివిల్) టి.సూర్యనారాయణలు పరిశీలించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ సి ఎండి ఎన్.బలరామ్ ముఖ్య అతిధిగా పాల్గొనే ఈ ప్రధాన వేడుకల వేదిక, ఇతర ఏర్పాట్ల గురించి వారు డిజిఎం(సివిల్) పి.రాజ శేఖర్, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ వేడుకలకు వచ్చే ముఖ్య అతిధులకు, సింగరేణీయులకు మరియు వారి కుటుంబ సభ్యులకు, పరిసర ప్రాంత ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా కావలసిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఈ నెల 29న పెద్దమ్మతల్లి ఆలయ హుండీల లెక్కింపు

పాల్వంచ టౌన్, మే 27 – ప్రభాతవార్త:

కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి గుడిలో ఈ నెల 29వ తేదీన కానుకలు, హుండీల లెక్కింపు ఉంటుందని ఈవో రజినికుమారి తెలిపారు. ఈ ఏడాది మార్చి 10వ తేదీ నుంచి ఈ నెల 28వ తేదీ వరకు భక్తులు సమర్పించే కానుకలను లెక్కించడం జరుగుతుందని చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి ఆలయ ఆవరణలో లెక్కింపు ఉంటుందని చెప్పారు. అదే విధంగా జూన్ 2వ తేదీన దేవాలయంలో టెండర్ కం బహిరంగ వేలం పాట ఉంటుందని, ఆసక్తి ఉన్న పాల్గొనాలని చెప్పారు.

## - నేడు ఆలయంలో బహిరంగ వేలం

పాత పాల్వంచలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి చింతలచెరువు ఆయకట్టు మాగాణి భూమి సర్వే నంబర్ 52,69 మింబుమలె 2.30 ఎకరాలు దానికి వర్షాకాలం పంట సేద్యం చేసుకునేందుకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రజినికుమారి తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు వేలంపాటలో పాల్గొనేందుకు ముందుగా రూ.5 వేలు డీడీ చెల్లించాలని చెప్పారు.

# పేదలు, కష్టజీవులు, కార్మికుల పార్టీ సీపీఐ

## - ప్రజాబలంతోనే వందేళ్లు మనగలిగాం

## - స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి

## - సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం

పాల్వంచ టౌన్, మే 27 – ప్రభాతవార్త:

పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పునరుద్ఘాటించారు. మంగళవారం దంతలబోర గ్రామంలో సీపీఐ శాఖమహాసభ ఎల్లంకి శివరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐది వందేళ్ల చరిత్ర అని మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండ ప్రజాక్షేత్రంలో మనగలుగుతామన్నారు. నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవలందించేందుకు పురుడుపోసుకున్న పార్టీకి ప్రతినిధులుగా పనిచేయడం అదృష్టంగా కార్యకర్తలు భావించాలన్నారు. పాల్వంచ మండలంలో సిపిఐకి ఎదురులేదని, ఇది ప్రజలకు అందించిన సేవల ఫలితమేనన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంకోసం, పార్టీ పటిష్ఠతకోసం



శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని, స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నియోజకవర్గాని అన్ని విధాల అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయతీలో సిపిఐకు ప్రాతినిధ్యం వచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఇట్టి వెంకట్రావు,. వై స్ గిరి ఎల్లంకి శివరావు పోలుబోయిన వెంకటేశ్వర్లు మందపాటి సత్యనారాయణ రాజు ముదిశెట్టి నారాయణ పోలు బోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు అనంతరం నూతన శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ శాఖ కార్యదర్శిగా పోలుబోయిన వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శిగా అంచ శ్రీనివాసరావు ఏ ఐ వై ఎఫ్ కార్యదర్శిగా పోలుబోయిన నాగరాజు, అధ్యక్షులుగా కళ్యాణ్ రామ్ తదితరులను ఎన్నుకున్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

## - వ్యవసాయ శాఖ ఏడిఏ పి.రవికుమార్

చంద్రుగొండ ప్రభాతవార్త :

రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని అశ్వారావుపేట వ్యవసాయ శాఖ ఏడిఏ పి రవికుమార్ అన్నారు. చంద్రుగొండలోని రైతు వేదికలో మంగళవారం చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాలకు చెందిన విత్తన డీలర్లు, ఎరువులు పురుగు, మందుల, డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. గ్రామాలకు వచ్చి ఎవరైనా నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, విక్రయిస్తున్నట్లు సమాచారం ఇస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు అవసరమైన మేరకు పత్తి, మిరప, విత్తనాలు నిల్వ ఉంచాలన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, నిల్వకు



సంబంధించిన వివరాలు షాపు ముందు బోర్డులు పెట్టి నిలువ వివరాలు తెలియజేయాలన్నారు. అనంతరం చంద్రుగొండలో ఎరువులు పురుగుమందుల విత్తన దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, మండలాల ఏవోలు అనూష, వినయ్, సిబ్బంది, రెండు మండలాల విత్తనాల పురుగు మందుల షాపుల యజమానులు, డీలర్లు, పాల్గొన్నారు.

# భూసారం పెంచండి అధిక దిగుబడి పొందండి

## - 50 శాతం రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు..

## - మండల వ్యవసాయశాఖ అధికారి అరుణ్ బాబు

ములకలపల్లి మే 27 ప్రభాతవార్త :

వరి సాగులో అధికదిగుబడి పొందాలంటే భూమిలో పచ్చిరొట్ట విత్తనాలు విత్తుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి అరుణ్ బాబు మంగళవారం ప్రకటనలో తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాలు 50 శాతం



రాయితీ పై రైతులకు ఇవ్వడం జరుగుతుంది. కావాల్సిన రైతులు వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద కూపన్ తీసుకొని సమీపంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా విత్తనాలు పొందవచ్చని అన్నారు.పచ్చిరొట్ట విత్తనాలు జనుము మరియు జీలుగలు ఉన్నాయి. జీలుగలు కిలో రూ 71.25 పైసలు,జనుము రూ 62.75 పైసలు అలాగే జీలుగలు 30కిలోలు మరియు జనుము 40 కిలోల సంచులలో అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు.

# క్రీడాలతో పాటు విద్యపై దృష్టి సారించాలి..

## - మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

ములకలపల్లి మే 27, ప్రభాతవార్త :

యువత చెడు వ్యాసనాల వైపు వెళ్లకుండా క్రీడలతో పాటు విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు.మంగళవారం ఆయన మండల పరిధిలోని తల్లపాయ పంచాయతీ రింగిరెడ్డిపల్లి గ్యాంగ్ వార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ఉల్లాసంతో పాటు దృఢంగా ఉండటానికి క్రీడాలు ఎంతో ఉపయుగపడతాయని అన్నారు.అనంతరం క్రీడాకారులను పరిచయం చేసి వాలీ బాల్ సర్వీస్ చేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట



మండల బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మొరంపూడి అప్పారావు, తాటి పోతురాజు,బాబురావు,కొండ్రు సుందర్ రావు,తాటి ప్రవీణ్,పుప్పల సాయి తదితరులు ఉన్నారు.





# రైతుల శ్రేయస్సు సొసైటీ పాలకవర్గం లక్ష్యం...

## - సొసైటీ చైర్మన్ కొత్వాల

## - సొసైటీ ద్వారా జీలుగులు పంపిణీ ప్రారంభం

పాల్వంచ టౌన్, మే 27 – ప్రభాతవార్త:



రైతుల శ్రేయస్సు ధ్యేయంగా పాల్వంచ సొసైటీ పాలకవర్గం కృషి చేస్తున్నదని సొసైటీ అధ్యక్షులు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం సొసైటీ కార్యాలయంలో రైతులకు సబ్సిడీపై జీలుగులు పంపిణీ ప్రక్రియను కొత్వాల ప్రారంభించారు. జీలుగులు 30 కిలోల బస్తా రూ. 4275 రూపాయలు ఉండగా 50 శాతం సబ్సిడీతో 2137.50కే రైతులకు పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... మండలంలోని రైతులకు సేవ చేయడమే లక్ష్యంగా పాలకవర్గం కృషి చేస్తున్నది అన్నారు. రైతులకు సబ్సిడీపై విత్తనాలు, ఎమ్మార్పీ ధరలకు ఎరువుల పంపిణీ, రుణాలు పంపిణీ, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ మద్దతు ధరకు వరి ధాన్యం కొనుగోలు వంటి కార్యక్రమాలు చేపడుతున్నదన్నారు. రైతులు సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి పి శంభో శంకర్, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ్మోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్య కిషన్, బర్ల వెంకటరమణ, వ్యవసాయ శాఖ ఏఈవోలు ఎం సుజాత, సిహెచ్ శాంతి, సొసైటీ సీఈవో జీ లక్ష్మీనారాయణ, సురేందర్ రెడ్డి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సామర్థ్యాలు పెంపొందిస్తూ వారిలో సామాజిక చైతన్యం కలిగించాలి

## - డీఈవో వెంకటేశ్వరచారి, డీఎస్పీ సతీష్‌కుమార్

పాల్వంచ టౌన్, మే 27 – ప్రభాతవార్త:

ఉపాధ్యాయులందరూ విద్యార్థులలో సామర్థ్యాలు పెంపొందింస్తూ మరో వైపు వారిలో సామాజిక చైతన్యం కల్గించాలని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరాచారి, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ లు ఉపాధ్యాయులను కోరారు. మంగళవారం పాతపాల్వంచలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న బయోలాజికల్ సైన్స్ టీచర్ల రెండో స్పెల్ ఐదు రోజుల శిక్షణ తరగతులు నందు ముఖ్య అతిధులుగా హాజరయి మట్లాడారు. టెక్నాలజీని ఉపయోగించుకొని బోధనలో నూతన పద్ధతులు అవలంబించాలని సూచించారు .సతీష్ కుమార్ పోక్సో ,మానవ అక్రమ రవాణా ,డ్రగ్స్ వినియోగం సైబర్ నేరాలపై పై అవగాహన కల్పించారు .అనంతరం ఈ సందర్భంగా డీఈవో, డీఎస్పీలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ పద్మలత ,ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు, కవిరత్న సురేష్ బాబు తోటమల్ల, డీఆర్పీలు ఎడారి ప్రకాష్, పరమయ్య, జయబాబు, పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో నమోదును పెంచాలి

**- రాష్ట్ర వ్యాప్తంగా నర్సరీ పాఠశాలలు విద్యను అమలు చేయాలి**

**- టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు షేక్ రంజాన్**



**మధిర మే 27 ప్రభాతవార్త:**

తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీ షేక్ రంజాన్, జిల్లా కార్యదర్శులు షేక్ నాగూర్ వలి, జి రామకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం నాడు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ప్రచార జాత మధిర మండలంలో సిరిపురం కృష్ణాపురం మధిర మధిర హరిజనవాడ మడుపల్లి దెందుకూరు గ్రామాల్లో కొనసాగినది. విద్యా జాతాలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు , ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు. గుడి, మసీదు,చర్చిల నిర్మాణం కోసం ఐకమత్యంగా కదిలే ప్రజలు ఊరి బడి కోసం కూడా ఏకమై బడిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని టీఎస్ యుటిఎఫ్ శ్రేణులు ఈరోజు నుండి పది రోజులు పాటు ప్రచారం నిర్వహిస్తాయని మధిర మండల అధ్యక్షులు బి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ జాతాలో తెలియజేశారు. కన్వీనర్ ఏ.వినోద్ రావు, మండల ప్రధాన కార్యదర్శి ఈ. వీరయ్య లు మాట్లాడుతూ ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని తెలియజేశారు. తల్లిదండ్రుల ఆశను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని, చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని, మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌళిక వసతుల కల్పన మెరుగైందని తెలియజేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, లేబరేటరీలతో పాటు ఆటపాటలతో అహ్లాదకరమైన వాతావరణంలో, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో, నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించబడుతుందని, పిల్లల మానసిక ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని, మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించి బడికి అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే తప్పనిసరిగా బడి నిలబడుతుందని తెలియజేశారు. పిల్లలకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుంది. తల్లిదండ్రులకు ఫీజుల భారం తగ్గుతుంది. కనుక తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఏరియాలలో తొలిరోజు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారజాతాలో సన్నఘ జిల్లా కమిటీ సభ్యులు యు నాగేశ్వరరావు, మధిర మండల ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, కోశాధికారి బి. చెన్నయ్య, కార్యదర్శులు వి. కొండలరావు, ఎండి రఫీ, ఎస్.కృష్ణాంజనేయులు, డీ భాస్కర్ రావు, ఎం శ్రీనివాసరావు, డి శివాజీ, పఠాన్ బాజీఖాన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మడుపల్లి ప్రధానోపాధ్యాయులు తోట నరసింహారావు, ఉపాధ్యాయులు రామచంద్రరావు, ప్రాథమిక పాఠశాల మడుపల్లి ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఎన్ జానకి దేవి, సిరిపురం ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**- గోదావరి జలాలను పాలేరులో కలపాలి..**

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా బొంతు**




**బోనకల్, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం ప్రాజెక్టును పూర్తిచేసి గోదావరి జలాలను పాలేరులో కలపాలని, దీనివల్లనే ఖమ్మం జిల్లా వ్యవసాయ రంగం పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధిస్తుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మండల పరిధిలోని రావినూతల గ్రామంలో తెలంగాణ రైతు సంఘం మండల సదస్సు ఆ సంఘం మండల అధ్యక్షుడు కొమ్మినేని నాగేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం జరిగింది. తొలుత ఆ సంఘం మండల అధ్యక్షుడు కొమ్మినేని నాగేశ్వరరావు తెలంగాణ రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ గోదావరి జలాలను పాలేరులో కలపకుండా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మీదుగా ఆంధ్రాలో కలిపేందుకు జిల్లా మంత్రులు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. గతంలో పాలేరులో కలిపేందుకు దుమ్ముగూడెం ప్రాజెక్టును రూపకల్పన చేయగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దానిని అమలు చేయకుండా మరో ప్రణాళికను రూపొందిస్తుందని దీనివలన ఖమ్మం జిల్లాలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోతుందన్నారు. పంటలు ఎలా పండుతాయో తెలియని వారితో వ్యవసాయ కమిటీ వేస్తే లాభం ఏమిటి అని ప్రశ్నించారు. భూమి కోసం భుక్తి కోసం సాగిన పోరాటంలో ప్రభుత్వం పంచెన భూములకంటే రైతు సంఘం పంచిన భూమే ఎక్కువ అన్నారు. రైతుల పంటలకు మద్దతు ధర ప్రకటించి మార్కెట్ సౌకర్యం కల్పించాలని అప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైందని కానీ నేటి వరకు జిల్లా వ్యవసాయ శాఖ నుంచి రైతులకు అవసరమైనటువంటి ప్రకటన చేయలేదన్నారు. రైతులందరికీ రుణమాఫీ చేయకపోవడం వలన రుణమాఫీ కానీ రైతులకు తిరిగి బ్యాంకులు రుణాలు ఇచ్చే పరిస్థితి లేదని దీని వలన రైతులకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉంది అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా 40 శాతం మంది రైతులకు రుణమాఫీ జరగలేదన్నారు. దేశంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని ఫలితంగా అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అన్నారు.

# రసాయనక ఎరువులు కన్నా పచ్చిరొట్ట ఎరువు భూమికి చాలా ఉపయోగం

**ముదిగొండ ప్రభాతవార్త :**



పచ్చిరొట్ట ఎరువు భూమికి భూసారం పెంచడంలో ఉపయోగ పడుతుందని ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ చైర్మెన్ తుపాకుల యాలగొండ స్వామి అన్నారు. ముదిగొండ మండలకేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో రైతులకు చైర్మెన్ తుపాకుల యాలగొండ స్వామి,ఏడీఏ విజయచంద్ర జీలుగ విత్తనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎడిఏ మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువుల వాడకం ద్వారా భూసారం పెరగడమే కాకుండా నేలలో సూక్ష్మ జీవుల అభివృద్ధి జరిగి నేల గుల్లబారి పంటకు బలమైన వేరు వ్యవస్థ ఏర్పడి అధిక దిగుబ డులు వస్తాయని అన్నారు.రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ సాగు పై రైతులు దృష్టి సారించాలన్నారు. మండల రైతులకు జీలుగ,పిల్లిపిసర,జనుము పచ్చి రొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో సరిత, ఎపియం కల్పన,సీఈఓ వెంకటరత్నం,సొసైటీ వైఎస్ చైర్మన్ బట్టు పురుషోత్తం, డైరెక్టర్ రాయల శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.




# యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

**- డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ నిషేధించాలి**

**మధిర మే 27 ప్రభాతవార్త :**



గంజాయి డ్రగ్స్ మాదక ద్రవ్యాలు నిర్మూలించాలని ఈనెల 30వ తేదీ నుంచి డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామం నుంచి జిల్లా వ్యాప్తంగా యువ చైతన్య సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకరరావు తెలపారు. స్థానిక రామిశెట్టి పుల్లయ్య భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకరరావు మాట్లాడుతూ, డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యువతి యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సర్వేలో ప్రధానంగా వచ్చిన సమస్య యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని, డ్రగ్స్ గంజాయి మద్యం మాదక ద్రవ్యాలు లాంటివి ముఖ్యంగా జిల్లాలో పట్టణాల్లో గ్రామాల్లో కూడా డ్రగ్స్ గంజాయి విస్తరిస్తుందని, ఇది మహమ్మారిగా మారి యువత,విద్యార్థులను బానిసలుగా మారుస్తుందని ఈ మత్తులో 17 సంవత్సరాల వయస్సు నుండి 40 సంవత్సరాల వయసున్న వారు ఎక్కువగా ఉన్నారని ఈ మాదక ద్రవ్యాలు వాడటం వలన అనేక శరీరక మానసిక ఆరోగ్య సమస్యలు వచ్చి చనిపోతు కుటుంబాలను విషాదంలో ముంచుతున్నారని.ఈ మాదక ద్రవ్యాల వల్ల యువత ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని యువత గంజాయి డ్రగ్స్ చెడు వ్యసనాలకి బానిస కావద్దని ఉద్దేశంతో యువతను చైతన్యవంతం చేయడం కోసమే ఈ సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామని ఈ యాత్ర ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం జమలాపురం లో ప్రారంభమై జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామని ఈ సైకిల్ యాత్రలో యువత పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో చింతనిప్పుల తరుణ్, దూదిగం సాయి, ఆంజనేయులు ప్రవీణ్ పవన్ కిరణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ కానిస్టేబుళ్ళకు ఘనంగా వీడ్కోలు

**మధిర మే 27 ప్రభాతవార్త :**

మధిర టౌన్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న కానిస్టేబుళ్లను మంగళవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. మధిర పట్టణ సిఐ దోమల రమేష్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్ల సత్యనారాయణ, శ్రీనివాస్ రాజ్,వెంకటేశ్వరరావు లకు సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ మాట్లాడుతూ, మండలంలో శాంతి భద్రతల విషయంలో సిబ్బంది ఎంతో నీతి నిజాయితీగా పని చేశారని ఎక్కడున్నా, విధుల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ ఉన్నత స్థానాలకు అధిరోహించాలని, సి ఐ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొబేషనరీ ఎస్సై నవిత పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# కంకర క్రషర్లు యజమానుల పరిస్థితి అయోమయం

**-ఏపీలోని అమరావతికి తరలి వెళ్తున్న కంకర క్రషర్లు**
**-ఇక్కడ అధికారులు, నాయకుల వత్తిడి తట్టుకోలేక మూత పడుతున్నట్లు సమాచారం**
**-అమాంతంగా పెరగనున్న ధరలు**
**-సామాన్యులకు సైతం ఇక దొరకని కంకర**



ప్రభాతవార్త, ముదిగొండ :

నిత్యం రణగొణ ధ్వనుల మధ్య 24 గంటలు సైతం నడిచే మిషన్లు ఇక మూగబోయాతున్నాయనే చెప్పాలి. ఎప్పుడు కాస్త విశ్రాంతి దొరుకుతుందా అని చూసే కూలీలు ఇప్పుడు పనిలేకపోవటంతో ఉపాధి కోల్పోయి కుటుంబం భారంతో ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో పది కంకర క్రషర్లు ఉండగా నిత్యం భారీ యంత్రాలు పని చేస్తూ పెద్ద పెద్ద రాల్లు పిండి చేసి కంకర, డస్టుగా మారుస్తుంటాయి. కంకర డస్టుకు సైతం మార్కెట్ లో విపరీతమైన డిమాండ్ ఉంది. క్రషర్లులో రోజు రూ. లక్షల్లో వ్యాపారం చేస్తు వందల కుటుంబాలకు ఉపాదిని కల్పిస్తుంది. అలాంటిది క్రషర్లు ఇప్పుడు మూతపడ్డాయి. ఏ క్రషర్ వద్దకు వెల్లినా మైనింగ్ అధికారులు మూసేయమన్నారు అనే సమాదానమిస్తున్నారు. గంతలోనే మండలోని ప్రతి క్రషర్ వద్దకు వెల్లిన మైనింగ్ అధికారులు క్రషర్లు ఆపాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు సమాచారం. క్రషర్లుకు ఎటువంటి ముందస్తుగా ఎటువంటి నోటీసు కూడా ఇవ్వకుండానే అన్ని క్రషర్లకు బందు చేయించారనే అరోపనలు కూడా బలంగానే గతంలో వినిపించాయి. పనులు నిలిపి వేసి ఆదాయాన్ని ఎందు కు పొగొట్టుకుంటున్నారని జోరుగా చర్చ జరుగుతన్నది. మధిర నియోజకవర్గంలో ఇటీవల వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనుల జరుగుతుండగా కంకర, డస్ట్ ప్రధాన ముడిసరుకు. మండలంలో అధికంగా ఉన్న కంకర క్రషర్లు కోట్ల రూపాయల ఆర్డర్లు వచ్చినట్లు సమాచారం.

**-గతంలోనే నెల రోజులు పాటు ఆగిన క్రషర్లు**

కూలీలకు రోజులు గడుస్తున్న క్రషర్లపై ఎటూ తేలకపోవటంతో మేము చెప్పే వరకూ రావద్దని వర్కర్లకు చెప్పటంతో తమ ఉపాది ఎక్కడ పోతుందేమోనని వారు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోని సుదూర ప్రాంతాలకు సైతకం ఇక్కడ నుంచి కంకర, డస్ట్ తీసుకెలతారు అన్ని క్రషర్లు మూతపడటంతో నిర్మాణ పనులు చేస్తున్న వారూ ఇబ్బంది పడుతున్నారు. కొద్ది రోజులు ఇలా సాగితే నిర్మాణ పనులు ఆగిపోయి ఆ కార్మికులు సైతం ఉపాది కోల్పోయే ప్రమాదం ఉన్నది.

**-ముదిగొండ నుండి అమరావతికి వెళుతున్న క్రషర్లు**

మండలంలో ఉన్న రెండు మూడు క్రషర్లు మిషనరీతో సహా అమరావతికి వెళుతున్నట్లు సమాచారం. దీంతోనే ఇక్కడ అధికారుల వత్తిలు తట్టుకోలేకనే ఇక్కడ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అమరావతికి వెళ్లేందుకు సిద్ధమయ్యారానే సమాచారం కూడా గట్టిగానే వినిపిస్తుంది. ముదిగొండలో మొట్టమొదటి 40 సంవత్సరాలు క్రితం పెట్టిన పటేల్ కంకర క్రషర్ కూడా స్క్రాప్ కు పడేశారు, ఇన్ని సంవత్సరాలగా మండల ప్రజలకు ఉపాధి కల్పిస్తూ నేడు మాత్రం క్రషర్లు మిషనరీ మూగబోవటంతో కూలీల ఒక సారిగా రోడ్డున పడ్డారు.

**-అమాంతం పెరగనున్న కంకర ధరలు**

ప్రస్తుతానికి మండల ప్రజలకు అందుబాటులో ఒక టన్ను రాక్ స్టాండ్ రూ.400లు, 40 ఎంఎం మెటల్, రూ.400లు, వీఎస్ఐ -20 లీలీ మెటల్ రూ.500లు, వీఎస్ఐ -10 ఎంఎం మెటల్ రూ.350లు, జీఎస్‌బీ రూ. 350లు కలవు. ఇప్పుడు మండలంలో క్రషర్లు మూతపడడంతో ధరలు అమాంతం పెరగనున్నాయి. ఒక టన్నుకి రెండు,మూడు వందలు ఒకే సారి పెరుగుతున్నాట్లు సమాచారం. ఇదే నిజమేయితే సామాన్య ప్రజలకు ఇక కంకర అందుబాటులో లేదనే చెప్పాలి.




# ఈసారి 15 రోజుల ముందే రుతుపవనాలు వచ్చాయి

**- అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు**
**- రైతులకు రూ. 12184 కోట్లు చెల్లించాం**
**- వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి**

కొత్తగూడెం, మే 27 – ప్రభాతవార్త:

వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఈ సారి 15 రోజులు ముందుగానే రుతుపవనాలు ముందుగానే వచ్చాయని, గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందన్నారు.ఇప్పటివరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని,ఈ సందర్భంగా అధికారులు, కలెక్టర్లను నేను అభినందిస్తున్నా రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించడం ఇబ్బందిగా మారిందన్నారు.ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ. 12,184 కోట్లు చెల్లించామని,గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామన్నారు.చేసిన మంచి పనిని చెప్పుకోకపోవడం వల్లే చిన్న చిన్న సంఘటనలు ప్రచారంలోకి వస్తున్నాయన్నారు.కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత సంఘటనలు జరుగుతున్నాయిఅనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేశారు కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలి కలెక్టర్లు ప్రో యాక్టివ్ గా ఉండాలి వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి.. తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండి... చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించండి ఒక్క నిముషం వృధా చేయొద్దు.. నిర్లక్ష్యం వహించొద్దుఅవసరమైతే లోకల్ గోడౌన్స్ హైర్ చేయండి మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోండి ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉంది సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి.పంటల వివరాలు, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అవసరమైతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ పెట్టండి నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి జిల్లాలవారిగా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియనించుకోండి భూభారతి పేద రైతులకు చుట్టం భూభారతిపై అవగాహన సదస్సులు నిర్వహించాలి. భూభారతి చట్టాన్ని ప్రజలకు చేరువ చేయండి జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి ఇందిరమ్మ ఇండ్లు చాలా కీలకం క్షేత్రస్థాయిలో బాగా జరగాలంటే అది కలెక్టర్ల చేతిలోనే ఉంది మండలస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ వేయాలి మేస్త్రీ చార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలి ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలి ఇటుక తయారీ, సెంట్రింగ్ యూనిట్స్ ఏర్పాటుకు రుణాలు అందించండి క్షేత్ర స్థాయిలో ప్రాక్టికల్ సమస్యలను గుర్తించి పరిష్కరించాలి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వినియోగించుకోవాలి 29, 30 తేదీల్లో జిల్లాల ఇంచార్జ్ మంత్రులు సంబంధిత జిల్లాల్లో పర్యటించాలి జూన్ 1 నాటికి పూర్తి నివేదిక అందించాలిజూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలి. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు మరియు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ధాన్యం కొనుగోలు, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి చట్టం అమలు, విత్తనాలు మరియు ఎరువులు, రా మరియు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఐడి పోసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మరియు సంబంధిత శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు.





# గిరిజన మహిళా సమాఖ్యల ద్వారా ఇసుక ర్యాంపుల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలి

**- మైనింగ్ శాఖ ఎండి భవేష్ మిశ్రా**

కొత్తగూడెం, మే 27 – ప్రభాతవార్త:



జిల్లాలో పీసా యాక్ట్ ప్రకారం మహిళా సమాఖ్యల ద్వారా ఇసుక ర్యాంపుల ఏర్పాటు మరియు నిర్వహణకు అన్ని చర్యలు చేపట్టాలని మైనింగ్ శాఖ ఎండి భవిష్య మిశ్రా అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో గిరిజన సమైక్యల ద్వారా ఇసుక ర్యాపుల ఏర్పాటు, నిర్వహణ కు తీసుకోవలసిన చర్యల పై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఐ టిడిఏ పి. ఓ రాహుల్ మరియు ములుగు ఐటీడీఏ పీవో చిత్ర మిశ్ర తో కలిసి టిజీ ఎం డి సి, ఐ టి డి ఏ మరియు మైనింగ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లాలో ఉన్నటువంటి ఇసుక ర్యాంపుల వివరాలు మరియు ప్రస్తుతం ఇసుక రాంపుల నిర్వహణలో చేపడుతున్న పద్ధతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మైనింగ్ శాఖ ఎండికి వివరించారు. అనంతరం మైనింగ్ శాఖ ఎండి భవేష్ మిశ్రా మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన సొసైటీల ద్వారా ఇసుక ర్యాంపుల నిర్వహణ చేపట్టడం ద్వారా గిరిజన కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వారి జీవ నోపాధి పెంపొందించుకోవడానికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. గిరిజన మహిళా సంఘాల ద్వారా ఇసుక ర్యాంపుల నిర్వహణ కు ఐటిడిఎ ద్వారా అవసరమైన వాహనాలు మరియు యంత్ర పరికరాలు సమకూర్చడం జరుగుతుందన్నారు. దీని ద్వారా గిరిజన మహిళా సమాఖ్యలకు మూడు రెట్ల అధిక ఆదాయం సమకూర్తుందన్నారు. ఇసుక ర్యాంపుల నిర్వహణకు ఏజెన్సీ ప్రాంతమైన గిరిజనులకు ఐటీడీఏ మరియు మైనింగ్ శాఖ అధికారులు సరైన అవగాహన కల్పించాలన్నారు. ఏర్పాటు చేసే ప్రతి ఇసుక రాంపులలో మహిళా సమాఖ్యలకు తోడ్పాటున అందించే విధంగా ఐటిడిఏ నుండి ఒక అధికారి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 8 మరియు ములుగు జిల్లాలో మూడు ఇసుక ర్యాంపులు ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ములుగు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు వారాల్లో ఇసుక ర్యాంపులకు ఏర్పాటుకు ఉత్సాహవంతులైన మహిళా సమాఖ్య సభ్యులను గుర్తించాలన్నారు. ముందుగా ప్రయోగాత్మకంగా ములుగు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఒక ఇసుక ర్యాంపును ప్రారంభించే విధంగా వారికి శిక్షణ అందించాలని సూచించారు. గిరిజన మహిళలు సమర్థవంతంగా ఇసుక ర్యాంపుల నిర్వహణ చేయడానికి అన్ని విధాల ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు.ఈ సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, స్పెషల్ ఆఫీసర్ అశోక్ కుమార్, తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శంకర్ నాయక్, ఏడి మైన్స్ దినేష్ కుమార్ మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 29న పెద్దమ్మతల్లి ఆలయ హుండీల లెక్కింపు

పాల్వంచ టౌన్, మే 27 – ప్రభాతవార్త:

కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి గుడిలో ఈ నెల 29వ తేదీన కానుకలు, హుండీల లెక్కింపు ఉంటుందని ఈవో రజినికుమారి తెలిపారు. ఈ ఏడాది మార్చి 10వ తేదీ నుంచి ఈ నెల 28వ తేదీ వరకు భక్తులు సమర్పించే కానుకలను లెక్కించడం జరుగుతుందని చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి ఆలయ ఆవరణలో లెక్కింపు ఉంటుందని చెప్పారు. అదే విధంగా జూన్ 2వ తేదీన దేవాలయంలో టెండర్ కం బహిరంగ వేలం పాట ఉంటుందని, ఆసక్తి ఉన్న పాల్గొనాలని చెప్పారు.

**– నేడు ఆలయంలో బహిరంగ వేలం**


పాత పాల్వంచలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం మధ్యాహ్నాం 2 గంటల నుంచి చింతలచెరువు ఆయకట్టు మాగాణి భూమి సర్వే నంబర్ 52,69 మింబుమలె 2.30 ఎకరాలు దానికి వర్షాకాలం పంట సేద్యం చేసుకునేందుకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రజినికుమారి తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు వేలంపాటలో పాల్గొనేందుకు ముందుగా రూ.5 వేలు డీడీ చెల్లించాలని చెప్పారు.

# ఘనంగా పండిట్‌జీ జవహర్ లాల్ నెహ్రూ 61వ వర్ధంతి

**-నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించిన పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

మాజీ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ 61 వ వర్ధంతి వేడుకలను ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి లు మాట్లాడుతూ .. భారతదేశ తొలి ప్రధాని, భారత స్వాతంత్ర్య పోరాట నాయకుడు. పండిత్‌జీ గా, చాచా నెహ్రూ గా ప్రాచుర్యం పొందిన ఈయన రచయిత, పండితుడు, చరిత్రకారుడు కూడా. భారత రాజకీయలలో శక్తివంతమైన నెహ్రూగాంధీ కుటుంబానికి ఈయనే మూలపురుషుడు అన్నారు. అదేవిధంగా భారత ఆర్థిక రంగానికి అనువుగా సవరించిన రాజ్య ప్రణాళిక, నియంత్రణ విధానానికి నెహ్రూ అధ్యక్షుడిగా ఉన్నారు. నెహ్రూ, భారత ప్రణాళికా సంఘంన్ని నెలకొల్పి, 1951 లో మొదటి పంచవర్ష ప్రణాళికను రచించి, అందులో పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో ప్రభుత్వ పెట్టుబడులను పొందుపరిచారు అని పేర్కొన్నారు. వ్యాపార, ఆదాయ పన్ను పెరుగుదలతో, నెహ్రూ ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో కీలక పరిశ్రమలైన మైనింగ్, విద్యుత్, భారీ పరిశ్రమలు, పౌర సేవలతో ప్రైవేటు రంగాన్ని అదుపులో వుంచే మిశ్రమ ఆర్థిక విధానాన్ని యోచించారు అన్నారు.నీటిపారుదలకు కాలువలు త్రవ్వించడం, ఆనకట్టలు కట్టించార. స్త్రీల న్యాయపరమైన హక్కుల కోసమూ, పూనుకున్నారని ఆయన సేవలను



కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు దొబ్బల సౌజన్య, వేజండ్ల సాయికుమార్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,మొక్కా శేఖర్ గౌడ్, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్ కుమార్,పల్లెబోయిన భారతి చంద్రం,మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, కొంటెముక్కల నాగేశ్వరరావు, శ్రీనివాస్, జహీర్ భాయ్,రజి భాయ్, కమతం రామకృష్ణ, దొడ్డా ప్రవీణ్, గడ్డం వెంకటయ్య, భూక్యా సురేష్ నాయక్, పర్వత శ్రీనివాస్, బోడ శ్రావణ్,నూకారపు వేంకటేశ్వరరావు , యూసఫ్,బండి నాగేశ్వరరావు, కాళంగి కనకరాజు, బీరెడ్డి రమేష్,యాసబోయిన శ్రీశైలం, బెజ్జం గంగాధర్, జాని,వాసిం భాయ్, ముజాహిద్దీన్,మహమూద్, పాల్గొన్నారు.

# శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో గో దాణా వితరణ కార్యక్రమం

ఖమ్మం కల్చరల్ మే 27 ప్రభాతవార్త:

శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో వైశాఖ మాస బహుళ అమావాస్య తిథి(విశేష దానముల మాసం) సందర్భంగా స్థానిక పెద్దలు, నగర దాల్ మిల్ మరియు ఎగుమతి వ్యాపార యజమానులు, గో ప్రేమికులు, మార్కెట్ వ్యాపారులు, మిత్రులు మరియు సేవా సమితి సభ్యుల దాతృత్వముతో సుమారు రూ.55,000/ల విలువ గల గో దాణాను వివిధ గోశాలలకు వితరణ చేయడం జరిగిcది.స్థానిక గొల్లగూడెం లోని ఓం శ్రీకృష్ణ గోశాల వారికీ రూ.50,000/ల విలువగల బెల్లం, తవుడు, పెసర, కంది, బొబ్బర చున్నీ, గోధుమపిండి, కూరగాయలు వగైరలను, కరిగిరి శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి గోశాలకు తవుడు బస్తాలను, బెల్లం బాక్సులను మరియు శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి గోశాలకు బెల్లం, తవుడు, చున్నీ బస్తాలను దాతల పక్షనా సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహ రావు గారు వితరణ చేశారు.ఈ సేవా కార్యక్రమం లో సభ్యులు మరియు దాతలు సూరినేటి మల్లేశం,జంగిలి రమణ, సుంకర యెల్లారావు, మోతుకూరి భద్రయ్య, పులిపాటి సంపత్ కుమార్, కుమ్మరకుంట్ల మురళీ,



వంగవేటి నవీన్, కటకం భాస్కర్, వంగవీటి శ్రీనివాసరావు, చల్లా రమేష్, మిట్టపల్లి ప్రభాకర్ రావు దంపతులు, కందిబండ రమేష్, సిరికొండ వెంకటేశ్వర్లు,పాయల నాగేశ్వర రావు, జూలకంటి సంతోష్, ఎస్ .సుధీర్ కుమార్, బజ్జురి ఇందిరా రమణారెడ్డి దంపతులు, సిహెచ్. పవన్ లతో పాటు రాజస్థాన్ సేవా సమాజం సభ్యులు, గోశాలల నిర్వాహకులు పై సేవా కార్యక్రమం లలో పాల్గోన్నారు.

# రౌడీ షీటర్ ప్రవీణ్ పై పిడి యాక్ట్ తక్షణం అమలు

**జైలు నుండి విడుదల నేర ప్రవృత్తి పునరావృతం**

**ఖమ్మం నలగొండ జిల్లాలో 30 కేసులు నమోదు**

**చంచల్ గూడా సెంట్రల్ జైలుకు తరలింపు**

**జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు**

క్రైమ్ ఖమ్మం మే 27 ప్రభాత వార్త :

చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న రౌడీ షీటర్ ప్రవీణ్ కుమార్ పై పిడిఎఫ్ అమలు చేసినట్లు జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు తెలిపారు, మంగళవారం రాత్రి పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు, ప్రవీణ్ భూ కబ్జాలు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడు, డబ్బులు డిమాండ్ చేయడం వలస లేరాలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు, ఈ నేపథ్యంలో శాశ్వతంగా చేపట్టడానికి అతడిపై ప్రియంతో డిటెక్షన్ పిడి యాక్ట అమలు చేయడం జరిగిందని తెలిపారు, గతంలో ఓ హత్య కేసుతో పాటు దోపిడీ దౌర్జన్యాలు అత్యా యత్నం వంటి మూడు కేసుల్లో నేరాలు రుజువు అయ్యాయి, ఈ క్రమంలో జీవిత శిక్ష అనుభవిస్తూ సత్రవర్తనతో జైలు నుండి విడుదలై తిరిగి నేర ప్రవర్తన పునరా వతమవుతుంది, గతంలో ఇతనిపై ఖమ్మం నల్లగొండ జిల్లాల్లో 30 కేసులు నమోదు అయినవి, దీంతో 21 కేసుల్లో అరెస్టు జైలుకు వెళ్లి బెయిల్ మంజూరు చేశారు. దీన్ని ఆసరా చేసుకోనీ ప్రవీణ్ ఖాళీగా తిరుగుతు తరచూ భూ వివాదం తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి తప్పుడు మార్గాలు పాల్పడుతున్నాడు, అక్రమంగా ప్రాజెక్టులపై దౌర్జన్యం చేయడం బాధితులపై దౌర్జన్యం చేయడం అడ్డుకున్న వారిని చంపుతాననీ బెదిరించడం నైజంగా మారింది, ఈ మేరకు నిందితుడిని హైదరాబాదులోని చంచల్గూడా సెంట్రల్ జైలు తరలించినట్లు పేర్కొన్నారు, ఇదిలా ఉండగా సమాజంలో శాంతి భద్రతలకు వివాదం కలిగించే విధంగా ఎవరైనా వరుస నేరాలు పాల్పడిన ఎడల వారిపై ప్రివెంటో డిటెక్షన్ యాక్టు అమలు చేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు,




# మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్లాల్ సేవలు మరువలేనివి- మేయర్

ఖమ్మం కార్పొరేషన్ మే 27 ప్రభాతవార్త



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ కవి రాజా నగర్ లో గల వారి నివాసం నందు మదన్ లాల్ పార్థివదేహాన్ని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ రాంబ్రహ్మంలు సందర్శించి వారి పార్థివదేహానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైరా నియోజకవర్గానికి ఆయన చేసిన సేవలు మరో లేనివి అన్నారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారితోపాటు స్థానిక కార్పొరేటర్ సరిపుడి రమాదేవి సతీష్ వల్లభనేని రామారావు, నాలం సతీష్ ఉన్నారు.

# మదన్ లాల్‌కు నివాళి

**- సీపీఐ (ఎం) మండల కార్యదర్శి నవీన్ రెడ్డి**

రఘునాధపాలెం మే 27 ప్రభాతవార్త



ఈర్లపూడి గ్రామానికి చెందిన మాజీ వైరా ఎమ్మెల్యే భానోత్ మదన్ లాల్ ఆకస్మిక గుండెపోటుతో మృతి చెందిన వార్త తీవ్ర దిగ్భ్రాంతి గురిచేసింది .సిపిఎం మండల కార్యదర్శి నవీన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యనే ఖమ్మంలోని వారి ఇంటి వద్ద కలుసుకోవడం జరిగింది. మండలంలోని రాజకీయ పరిస్థితులపై చాలా సేపు మాట్లాడాము అన్నారు మదన్ లాల్ గ్రామస్థాయి నుండి ఎమ్మెల్యే దాకా ఒక్కొక్క మెట్టు ఎదిగిన నాయకుడిగా మదన్ లాల్ పేరు తెచ్చుకున్నారని,ఆయన ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి అన్నారు ఈ సందర్భంగాసీపీఐ (ఎం) రఘునాథపాల్నె మండల కమిటీ తరఫున, ఆయన కుటుంబ సభ్యులకు, బంధువులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు.

# పదవ తరగతి సప్లిమెంటరీ పరిక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- I367 మంది విద్యార్థులు... 5 పరీక్షా కేంద్రాలు**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 27 – ప్రభాతవార్త:

పదవతరగతి సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణం లో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్ అధికారులను ఆదేశించారు మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్




మాట్లాడు తూ జూన్ 3 వ తారీకు నుండి 13 వ తారీకు వరకు ఉదయం 9.30 గంటల ను ండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరిగే 10వ తరగతి పరీక్షల నిర్వహణలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 05 పరీక్షా కేంద్రాల్లో 1367 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించడం కోసం కోసం 05 గురు చీఫ్ సూపర్ ఇండెంట్లు, 05 గురు డిపార్ట్ మెంటల్ అధికారులు, 2 ఫ్లైయింగ్ స్క్వాడ్స్, 5 సిట్టింగ్ స్క్వాడ్స్, 50 మంది ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .



పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్, జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలన్నారు. విద్యార్థులకు అన్ని సెంటర్స్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, మెడికల్ సౌకర్యాలు అందుబాటులో వుండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులు ముందురోజే తమ పరీక్షా కేంద్రాన్ని గుర్తించాలని, పరీక్ష జరిగే రోజు ఒకగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెస్ అనుమతి వెదన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి. యం. వెంకటేశ్వరచారి, వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్ విద్యుత్, పోస్టల్, మున్సిపల్ పంచాయతీ శాఖ, అధికారులు మరియు సంభంధిత అధికారులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలి

**-ఇళ్ల నిర్మాణంపై అవగాహన కల్పించాలి**

**-ఆన్‌లైన్ యాప్‌లో నిర్మాణ పురోగతి నమోదు చేయాలి**

**-పినపాక ఎమ్మెల్యే పాయం**



మణుగూరు, ప్రభాతవార్త, మే27 ః

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ నందు పినపాక నియోజకవర్గం హౌజింగ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని అన్నారు. తక్కువ ఖర్చుతో ఇళ్ల నిర్మాణ విధానంపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి ఒక్క ఇళ్ల నిర్మాణం పురోగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేసి లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క లబ్ధిదారునికి నిర్మాణ దశలను బట్టి దశలవారిగా వారి ఖాతాలో నేరుగా డబ్బులు జమ అయ్యేలా చాడాలని అన్నారు.

## ప్రజల ప్రాణాలు ముఖ్యం

**-మణుగూరు ఓపీ విస్తరణను అడ్డుకుంటాం..**

**-ప్రజల ఆరోగ్యాలు సింగరేణికి పట్టవా...కేవలం బొగ్గు మాత్రమేనా**

**-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి**



మణుగూరు, ప్రభాతవార్త, మే27 ః

ప్రజల ఆరోగ్యాలు సింగరేణి సంస్థకు పట్టవా, కేవలం బొగ్గు, లాభాలు మాత్రమేనా,మాకు మాత్రం ప్రజల ప్రాణాలు ముఖ్యమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సింగరేణి ఓసీల విస్తరణకు మేము వ్యతిరేకం కాదు బొగ్గుతీయాలి కానీ ప్రజల ప్రాణాలు, ఆస్తులు రక్షించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్, సింగరేణి అధికారులదేనని అన్నారు. మణుగూరు ఓసీలో జరుగుతున్న బ్లాస్టింగ్ వలన ఇండ్లు దెబ్బతిని, దుమ్మూ దూళి వల్ల అనారోగ్యం పాలవుతున్న రాజుపేట, విఠల్‌రావునగర్ గ్రామాల ప్రజలను ముందు సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి న్యాయం చేయాలన్నారు. ఇప్పటికే ప్రజలు అనేక రకాలుగా తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రాజుపేట, విఠల్‌రావునగర్ గ్రామలను సందర్శించి పరిశీలించారని, ఆ గ్రామల ప్రజల సమస్యలు, ఇబ్బందులు తెలుసుకున్నారని అన్నారు. ఇండ్లల్లో ఉండే పరిస్థితి కూడా లేదన్నారు. ప్రజలను ముందుగా సురక్షిత ప్రాంతాలకు తరలించి మణుగూరు ఓసీ విస్తరణకు భూసేకరణ పనులు చేపట్టాలన్నారు. లేని పక్షంలో అడ్డుకుంటామని ఆయన అన్నారు. ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సింగరేణి అధికారులు గ్రామాలపై ప్రత్యేక దృష్టిపెట్టి ప్రజలకు న్యాయం చేయాలన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మహిళాసమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, బాడిస సతీష్, సోందే కుటుంబరావు, జీవీ, సీతారాములు, ఉపేందర్‌లు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

అశ్వాపురం, ప్రభాతవార్త, మే 27 :



అశ్వాపురం నూతన తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన రాజారావుని మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి మండలం లో ఉన్న సమస్య లు పరిష్కరించాలని, మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తద్వారా ప్రభుత్వానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరిన అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒరుగంటి రమేష్ బాబు. ఈ కార్యక్రమం లో మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే ఖదీర్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్, వేముల విజయ్, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు ధరావత్ హర్ష, యువజన నాయకులు కోలా శశికాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి

మణుగూరు, ప్రభాతవార్త, మే27ః

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్‌గాంధీ, పట్టణ అధ్యక్షులు శివసైదులు, శ్రీనీలకంఠేశ్వరస్వామి గుడి కమిటీ ఛైర్మన్ కూచిపూడి బాబు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కారం చేయాలి

**- మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి అసిస్టెంట్ సెక్రటరీ మేకల ఈశ్వర్‌రావు**




మణుగూరు, ప్రభాతవార్త, మే27 ః

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం ప్రత్యేక చొరవ చూపాలని ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి అసిస్టెంట్ సెక్రటరీ మేకల ఈశ్వర్‌రావు అన్నారు. ఆయన మంగళవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా కేపీయూజీ మైన్స్‌లో పని చేస్తున్న కార్మికుల సమస్యల పట్ల యాజమాన్యం పూర్తి నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారు. ఇక్కడ పనిచేసే కార్మికులకు కనీస గమ్ మాస్ కూడా ఇవ్వడంలేదన్నారు.పీకేఓసీ-4లో కన్వెయిన్స్ సమస్య ఉందన్నారు. ఏరియాలో మ్యాన్‌పవర్ తగ్గిపోవడం పోవడం వల్ల కార్మికులపై పని భారం పెరిగిందన్నారు. పై స్థాయి అధికారులు చెప్పే విషయాలకు మైన్ స్థాయి అధికారులు వ్యవహరించే తీరు పూర్తి భిన్నంగా ఉందన్నారు. మణుగూరు ఏరియా పీవీ కాలనీలో దొంగల బెడద ఎక్కువైందన్నారు. ఇటీవల దొంగలు వరస చోరీకు పాల్పడి కార్మికులు కష్టపడి సంపాధించుక్కు నగదు, బంగారం, వెండి, ఇతర వస్తువులు దోచుకుకెళారని, ఇప్పటికైనా యాజమాన్య కాలనీల్లో గస్తీ పెంచాలని కోరారు. ఈ సమావేశంలో బ్రాంచి ఉపాధ్యక్షులు ఎంవీ రామనర్సయ్య, ఆవుల నాగరాజు, బి.రవికుమార్, ఏ. రవికుమార్, ఇమాముద్దీన్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్సాహం వద్దు..

**- పోడు భూముల్లో మొక్కలు వేసే ప్రయత్నం మానుకోవాలి**

**- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**





మణుగూరు, ప్రభాతవార్త, మే 27ః

పోడుభూముల విషయంలో ఫారెస్ట్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించవద్దని, నిరుపేద గిరిజన పోడుసాగుదారులను ఇబ్బందిపెడితే ఊరుకోమని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. మంగళవారం మణుగూరు మండలం కట్టుమల్లారం గ్రామంలో ప్రభుత్వ ఇచ్చిన భూమికంటే అదనంగా అడవులను నరికి పోడు సాగు చేస్తున్నారని,, అడవి ప్రాంతంలో దున్నుతున్న ట్రాక్టర్లను ఫారెస్ట్ అధికారులు అడ్డుకుని నిలిపివేయడంతో అక్కడికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే రేగా ఫారెస్ట్ అధికారుతో మాట్లాడారు. నిరుపేద పోడు సాగుదారులకు న్యాయం చేయాలని, దున్నుతున్న సాగుదారులను ఇబ్బందిపెట్టవద్దని, పోడు భూముల్లో మొక్కలు వేసే ప్రయత్నం విరమించుకోవాలని అన్నారు. తొలుత ఈ పోడు భూమి కోసం గిరిజనులు రెండు వర్గాల వారు గొడవపడ్డారు.ఒప్పందం ప్రకారం 70 మందికి భూమి సాగు చేసుకోవాలని కేవలం 17 మందికి మాత్రమే పట్టాలు వచ్చాయన్నారు. మా సమస్యను మీరే పరిష్కారం చేయాలని పట్టుబట్టారు. ఇంతకు ముందు ఉన్న రికార్డులు తెచ్చుకొండి అందరికి న్యాయం చేస్తానని చెప్పారు. దీంతో పోడు భూమి కోసం గొడవ పడ్డ ఇరువర్గాల వారు అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# నిధుల లేమితో పంచాయతీ కార్యదర్శులు ఇబ్బందులు

**- పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి**

**- మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం**

**కారేపల్లి మే 27 ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీల నిర్వహణ పెను భారంగా మారిందని నిధుల లేమితో పంచాయతీలలో పనులు నిర్వహించడం కష్టతరంగా మారిందని మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు గుగులోతు నెహ్రు అన్నారు. మండల పరిధిలోని ఆ ప్పాయి గూడెం గ్రామంలో మండల పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూకార్యదరుల పై పని భారం పెరగటం తో పాటు సొంతంగా డబ్బులు వెచ్చించి గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు. చేసిన పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులకు ఇప్పటి వరకు నిధులు మంజూరు కాలేదని వాపోయారు. పంచాయతీలలో మళ్ళీ పనులు చెయ్యడం వల్ల రోజు రోజుకి ఆర్థిక భారం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సమస్యలతో పంచాయతీ కార్యదర్శులు తీవ్రమైన మానసిక,ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారన్నారు.



పంచాయతీల నిర్వహణ కార్యదర్శులకు పెను భారంగా మారానున్నదని గ్రామ పంచాయతీ కి వచ్చే నిధులను వెంటనే మంజూరు చేయాలనీ ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలోప్రధాన కార్యదర్శి మూడు హరిఉపాధ్యక్షులు మద్దెల వెంకటే షకోశాధికారి కొత్తపల్లి అనూషఆర్గనైజింగ్ సెక్రటరీపెంద్ర అనిల్ కుమార్గౌరవ సలహాదారులు కొండపల్లి అనిల్ కుమార్ కె రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# స్వామినాథన్ కమిషనర్ సిఫార్సుల అమలతోనే వ్యవసాయ రంగం అభివృద్ధి

**- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా**

**బోనకల్, ప్రభాతవార్త :**

స్వామినాథన్ కమిషన్ సిఫార్సులతోనే దేశంలో వ్యవసాయ రంగం అభివృద్ధి సాధ్యమవుతుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు అన్నారు. పెట్టుబడికి 50 కలిపి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు స్వామినాథన్ కమిషన్ నియమించారని ఆ కమిషన్ కేవలం ఆరు నెలల వ్యవధిలోని నివేదిక ఇచ్చిందన్నారు. ఆ నివేదికను యూపీఏ ప్రభుత్వం ఆమోదించిందన్నారు ఆ సమయంలో ప్రతిపక్షంగా బిజెపి ఉందని బిజెపి కూడా స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని మద్దతు తెలిపిందన్నారు కానీ ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన యూపీఏ 2 ప్రభుత్వం గానీ పదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కానీ స్వామినాథన్ కమిషన్ అమలు చేయడం లేదన్నారు. పంటలకు మద్దతు ధర తమ ప్రభుత్వం ప్రకటిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించారని కానీ అమలులో ఎక్కడ జరగటం లేదన్నారు. దున్నేవానికే భూమి దక్కాలని తెలంగాణ రైతు సంఘం ఎప్పటి నుంచే పోరాటం చేస్తుందన్నారు. బిజెపి అనుసరిస్తున్న వ్యవసాయ విధానము వలన కార్పొరేట్ పెట్టుబడిదారీ రంగాలకు ఉపయోగకరంగా మారిందన్నారు. వ్యవసారంగం సంక్షోభం నుంచి బయటపడాలంటే స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం మాయమాటలు మానుకొని మద్దతు ద్వారా చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు దీనివల్లనే రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం



అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు వ్యవసాయ రంగంపై ఇచ్చే సబ్సిడీలు అన్నింటిని రద్దు చేసింది అన్నారు. కగార్ ఆపరేషన్ బిజెపి ప్రభుత్వం చేసిన పెద్ద తప్పిదం అన్నారు. మన దేశంలోకి ప్రవేశించి 26 మందిని పొట్టను పెట్టుకున్న పాకిస్తాన్ తో కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్న నరేంద్ర మోడీ మావోయిస్టులతో చర్చలు ఎందుకు జరగటం లేదని ఆయన ప్రశ్నించారు. ఆదాని, అంబానీలకు అటవీ సంపదను కట్టబెట్టే ఎందుకే మావోయిస్టులపై కగార్ ఆపరేషన్ చేశారని ఆరోపించారు. ఉత్తర భారతదేశంలో ధరలు తక్కువగా ఉంటాయని వాటి ఆధారంగా కేంద్ర ప్రభుత్వం పంటలకు ధర నిర్ణయించడం దారుణమన్నారు. దక్షిణ భారతదేశంలో ధరలు ఎక్కువగా ఉంటాయని వాటి ఆధారంగా పంటలకు మద్దతు ధర నిర్ణయించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాదినేని రమేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు చింతలచెరువు కోటేశ్వరరావు రైతు సంఘం జిల్లా నాయకులు దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద కొత్త కల్వర్టర్ నిర్మించండి

**- కమిషనర్‌కు మహిళల వినతి**

**మధిర మే 27 ప్రభాతవార్త :**

మధిర పట్టణంలోని 18 డివిజన్ లడక్ బజార్ నందు రైల్వే మూడో లైన్ నిర్మాణం వల్ల కల్వర్టర్ మూసుకొని పోయి వరద నీరు వెళ్లే పరిస్థితి లేనందున కొత్త కల్వర్టర్ నిర్మించి వరద నుండి నివాస ప్రాంతాలను కాపాడాలని మహిళలు మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ కు వినతిపత్రం



అందజేశారు, ఈ సందర్భంగా వార్డు మహిళలు వనపర్తి కళావతి, సాజిదా, హనీఫా బి, బేగం, జానబీ, ఖాసీంబి, మరియమ్మ, మొదలగు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాలవలో పూడిక తీయించి వరద నీరు ప్రవహించే విధంగా చూడాలని కోరారు. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ వెంటనే పరిశీలించి వరద నీరు నివాస ప్రాంతాలను ముంపునకు గురికాకుండా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లు పంపిణీ చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు

**బోనకల్, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలో వివిధ ఆస్పత్రిలో వైద్య సేవలు తీసుకొని ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి సిఫార్సు ద్వారా మంజూరు అయిన సీఎం సహాయ నిధి చెక్ లను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు పంపిణీ చేశారు. వివిధ గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు 11 లక్షల విలువ గల చెక్ లను పంపిణీ



చేసినట్లు వారు తెలిపారు. ఎంపీ రఘురామ్ రెడ్డి కృషితో చెక్‌లు వచ్చిన సందర్భంగా వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ తుళ్లూరి లక్ష్మీనారాయణ, నల్లమోతు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనుమోలు వెంకటేశ్వరరావు, కన్నేటి సురేష్, గొడుగు కృష్ణ, బోయినపల్లి మురళి, సాదినేని రాంబాబు, బండి వెంకటేశ్వర్లు, చంద్ర వెంకట్రావు,నర్సయ్య శాస్త్రి, చిగులుపాటి కృష్ణ, గాలి కృష్ణ, తుళ్లూరి రామయ్య, కమతం లక్ష్మయ్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ మృతిపట్ల డాక్టర్ జి.రవి సంతాపం

**ఇల్లందు టౌన్, మే 27, ప్రభాతవార్త:**



వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ గుండెపోటుతో మంగళవారం తెల్లవారుజామున అకాల మరణం చెందారు. ఈ విషాదకర సంఘటనపై భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్టీ సెల్ చైర్మన్ డాక్టర్ జి.రవి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదన్ లాల్ నిష్టగల నాయకుడని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ఆయన మృదుస్వభావం, ప్రజలతో సాన్నిహిత్యం ఆయనను ప్రత్యేక నాయకుడిగా నిలిపాయన్నారు. ఆయన మరణం రాజకీయ రంగానికి, సమాజానికి తీరని నష్టమన్నారు. మదన్ లాల్ కుటుంబ సభ్యులు, అభిమానులకు సానుభూతి తెలియజేస్తూ, ఈ దుఃఖ సమయంలో వారికి భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానన్నారు.

# కట్టువాగు పనులకు ఎమ్మెల్యే పాయం భూమిపూజ

**మణుగూరు, ప్రభాతవార్త, మే27ః**



మణుగూరు మండలం ఇప్పలసింగారం గ్రామంలో మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కట్టువాగు పూడికతీత పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మణుగూరు పట్టణంలో కట్టువాగు, మొట్లవాగుల పూడికతీత పనులకు సింగరేణి సంస్థ సీఎస్ఆర్ ద్వారా రూ.83.40 కోట్లు ఇచ్చిందన్నారు. ఈ నిధుల ద్వారా పనులు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. 2024లో కురిసిన భారీ వర్షాలకు కట్టువాగు, మొట్లవాగులు పొంగి ఇళ్లలోకి భారీ వరద నీరు రావడంతో పెద్దఎత్తున ప్రజలకు నష్టం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ముందుగానే వర్షాలు రాకముందు పూడికతీత పనులు ప్రారంభించినట్లు తెలిపారు. వరద నీటితో నష్ట పోయిన సుమారు 2వేల కుటుంబాలకు, రైతులకు, వరదల వల్ల చనిపోయిన వారికి, పశువులకు రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ అధికారులు వెంకటేశ్వర్లు, రమేష్‌బాబు, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, శ్రీనీలకంఠేశ్వరస్వామి గుడి కమిటీ ఛైర్మన్ కూచిపూడి బాబు, సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీ కళాశాలలో అడ్మిషన్‌లు ప్రారంభం



**అశ్వారావుపేట రూరల్, మే 27 ప్రభాతవార్త:**
మండల కేంద్రం అశ్వారావుపేటలో గల ముస్లిం మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల,కళాశాలలో అడ్మిషన్‌లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్ టి సంగీత ఓ ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరములో ప్రవేశాలకు ఖాళీలు ఉన్నాయని ఆసక్తిగల మైనార్టీ బాలికలు కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కళాశాలలో ఎంపిసి, బైపిసి గ్రూపులు ఉన్నాయని ఆసక్తిగల విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4.30లోపు కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

# విధులకు గైర్హాజరవుతున్న కార్మికులకు కౌన్సిలింగ్



**రుద్రంపూర్, మే 27 – ప్రభాతవార్త:**
కొత్తగూడెం ఏరియాలోని జెవిఆర్ సి.హెచ్.పి నందు ఉదయం 10.30 గంటల కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆదేశానుసారం 2025 సంవత్సరంలో జనవరి నుండి మే నెల వరకు 60 మాస్టర్లు, అంతకన్నా తక్కువ మాస్టర్లు చేసిన ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులతో గైర్హాజరు హాజరవుతున్న ఉద్యోగులకు విధులకు హాజరవ్వాలని కౌన్సిలింగ్ ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... విధులకు గైర్హాజరు అవుతూ ఈ సంవత్సరం 2025 లో జనవరి నుండి మే నెల వరకు 60 మాస్టర్లు, అంతకన్నా తక్కువ మాస్టర్లు చేసిన ఉద్యోగులను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో గైర్హాజరు కాకుండా విధులకు హాజరయ్యేలా వారిని ప్రోత్సహించడానికి ఈ కౌన్సిలింగ్ కు పిలవడం జరిగిందని అన్నారు. ఈ కౌన్సిలింగ్ కు హాజరైన ప్రతి ఉద్యోగి గైర్హాజరు అవుటకు గల కారణాలను జీఎం ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు అలాగే మెడికల్ కారణంగా విధులకు హాజరుకాని ఉద్యోగులను సంబంధిత అధికారులతో వారి ఆరోగ్య స్థితిగతులను మెడికల్ డిపార్ట్మెంట్ వారితో రివ్యూ చేయించాలని సూచించారు. ఈ కౌన్సిలింగ్ కు సంబంధిత అధికారులు, మెడికల్ సూపరిటెండెంట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, గైర్హాజరుకు కారణాలు అడిగి తెలుసుకొని, గైర్హాజరు వలన వారికి, వారి కుటుంబాలకు, మరియు సంస్థకు కలిగే నష్టాలను వివరించి రోజువారీగా విధులకు హాజరవ్వాలని తెలియజేశారు.అలాగే జెవిఆర్ సి.హెచ్.పి సంక్షేమ అధికారి దారా కావ్య కు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులకు ప్రతి వారం వారి హాజరులను తీసి, వారిని విధులకు హాజరయ్యేలా మోనిటరింగ్ చేస్తూ కౌన్సిలింగ్ చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. నెల రోజుల తర్వాత వారి హాజరు వివరాలను తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జీఎంతో పాటు ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, డిజీఎం (పర్సనల్) బి శివ కేశవరావు, మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్. నరసింహారావు, జెవిఆర్ సి.హెచ్.పి డిజిఎం కే. సోమశేఖర్, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ ప్రసాద్, ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ నాగేశ్వరరావు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు ఆటల పోటీలు




**రుద్రంపూర్, మే 27 – ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సింగరేణి సేవా సమితి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ మోరే రూప పాల్గొని మహిళలకు క్రీడలు నిర్వహించారు ఈ క్రీడల్లో విజేతలకు జూన్ రెండో తారీకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ గారి చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరుపబడుతుంది. ఈ కార్యక్రమంలో సింగరేణి సేవా సమితి సభ్యులు వార్డు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి సహకరించిన సింగరేణి సేవా సమితి వారికి కౌన్సిలర్ మోరె రూప గారు వార్డు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.

# సింగరేణి జీఎం (సివిల్) సూర్యనారాయణ సన్మానం



**మణుగూరు, ప్రభాతవార్త, మే27 :**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో మంగళవారం ఏరియా అధికారుల ఆధ్వర్యంలో జీఎం(సివిల్) టి. సూర్యనారాయణను ఘనంగా సన్మానించారు. ఈనెల చివరిన జీఎం(సివిల్) టి. సూర్యనారాయణ పదవివిరమణ పొందుతున్న సందర్భంగా ఏరియా జీఎం దుర్గం రామచందర్ చేతుల మీదుగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి. శ్యామ్‌సుందర్,ఏజీఎం(సివిల్) డి. వెంకటేశ్వర్లు, ఏజీఎం(ఐఈడీ) కె. వెంకట్రావు, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, ఏరియా అధికారులు దయాకర్, సూర్యనారాయణ, పాత్రుడు, బాబుల్‌రాజ్, సురేష్, ప్రవీన్, సింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి జిల్లాలో మంత్రి సీతక్క పర్యటన

**కొత్తగూడెం, మే 27 – ప్రభాతవార్త:**
రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం, పీఆర్ అండ్ ఆర్‌డీ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖా మంత్రి ధనసరి అనసూయ సీతక్క బుధ, గురువారాల్లో రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు ములుగు ఐటీడీఏ నుంచి బయల్దేరి రోడ్డు మార్గం ద్వారా మధ్యాహ్నం 2.45 గంటలకు కొత్తగూడెం ఐడీఓసీకి చేరుకుంటారు. మధ్యాహ్నం 3 గంటలకు పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ విభాగం, మిషన్ భగీరథ శాఖల అధికారులతో ఆమె ప్రత్యేకంగా సమీక్షించనున్నారు. సాయంత్రం 6 గంటలకు అక్కడి నుంచి బయల్దేరి ఇల్లెందు గెస్ట్‌హౌస్‌కు చేరుకుంటారు. రాత్రి బస చేసిన తర్వాత 29వ తేదీ గురువారం ఉదయం 9.30 గంటలకు ఇల్లెందు అతిథి గృహం నుంచి బయల్దేరుతారు. 10 గంటలకు కొత్తగూడెం క్లబ్‌కు చేరుకుంటారు. ఇందిరమ్మ అమృతం కార్యక్రమాన్ని ఆమె ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు కొత్తగూడెం నుంచి కిన్నెరసానికి రోడ్డు మార్గం గుండా చేరుకుంటారు. మధ్యాహ్నం 12.30 గంటలకు తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4 గంటలకు అక్కడి నుంచి బయల్దేరి రోడ్డు మార్గం గుండా ములుగు జిల్లాకు ప్రయాణమవుతారు.




# అభివృద్ధి పథంలో అశ్వారావుపేట నియోజకవర్గం ముందుకు

**- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**



**దమ్మపేట, మే 27 ప్రభాతవార్త:**
అశ్వారావుపేట నియోజకవర్గం అభివృద్ధిపథంలో ముందుకు సాగుతుందని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం దమ్మపేట మండలంలోని పర్యటించి ముందుగా లంకాలపల్లి గ్రామంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కాలువపై నిర్మించనున్న బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ నిర్మాణం పూర్తయితే స్థానిక రైతుల రాకపోకలకు వారి పంట రవాణాకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని జారె తెలిపారు. అనంతరం దమ్మపేట మండల కేంద్రంలో పేరంటాల చెరువును పరిశీలించి అక్కడ జరుగుతున్న మరమ్మత్తుల గురించి అధికారులతో సమీక్షించారు. చెరువు మరమ్మత్తులు పూర్తయితే నీటి నిల్వ సామర్థం పెరగనుందని అధిక వర్షాలను దృష్టిలో పెట్టుకొని అలుగు కాలువలను పటిష్ఠంగా నిర్మించాలని అధికారులకు సూచించారు. అలాగే కోమాల చెరువు అలుగు కాలువ మరమ్మత్తుల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన



**దమ్మపేట రూరల్,మే 27 ప్రభాతవార్త :**
ఖరీఫ్ లో రైతులు చేపట్టవలసిన సాగు, భూసార పరీక్ష యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ కె. నాగాంజలి రైతులకు వివరించారు. మంగళవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం మండల పరిధిలోని మల్లారం రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత, యూరియాని ఎంత మోతాదులో వినియోగించాలో అలాగే పంట మార్పిడి వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విత్తనాల ఎంపిక కొనుగోలు చేసిన రసీదులను భద్రపరుచుకోవడం, పర్యావరణాన్ని రక్షించడం, నీటి యజమాన్యం, ఇంకుడు గుంతల ప్రాముఖ్యత యొక్క ఉపయోగాలు గురించి రైతులకు వివరించారు. పశువైద్యాధికారిణి తేజ పశువులలో వేయించుకోవలసిన టీకాల గురించి తెలియజేశారు. ప్రభుత్వ పథకాల గురించి వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో రైతులు, గ్రామ మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించండి

**- ప్రభుత్వ బడులను కాపాడుకుందాం**

**-యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు**



**కామేపల్లి, మే 27 ప్రభాతవార్త:**

తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాల ని, ప్రభుత్వ బడులను కాపా డుకోవాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుప ల్లి నాగేశ్వరరావు పిలుపు ని చ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొర కు టీఎస్ యుటిఎఫ్ జిల్లా క మిటీ ఆధ్వర్యంలో మంగళవా రం నిర్వహించిన ప్రచార జాతా ను జెండా ఊపి చావ దుర్గా భ వాని ప్రారంభించారు. అనంత రం ఆమె మాట్లాడుతూ ప్రభు త్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, వి శాలమైన తరగతి గదులు, ఆ టస్థలం ఉన్నాయని తల్లిదం డ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితం గా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడా ల్సి న బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని అన్నారు. ప్రభు త్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకా లు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించ బడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగి జావ అందిస్తున్నారని తల్లిదం డ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాల లు దోహదపడుతాయని తెలి యజేశారు. గుడి, ప్రజలు ఊరి బడి కోసం కూడా ఏకమై బడిని నిలబెట్టుకోవాల్సి న బాధ్యత ఉందని తెలియజేశారు. గ్రామా లలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభు త్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని టీఎస్ యుటిఎ ఫ్ శ్రేణులు 10 రోజులు పాటు ప్రచారం నిర్వహిస్తాయని తెలి యజేశారు. ఆంగ్ల మాధ్యమం లో విద్యా బోధన, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తా రని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని తెలిపారు. తల్లిదండ్రుల ఆశను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని, చదువుల నాణ్యతలో ప్రభు త్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేద ని పలు సర్వేలు వెల్లడిస్తున్నా యని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సి న దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని, మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌళిక వస తుల కల్పన మెరుగైందని తెలియజేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటా నికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, లేబరేటరీలతో పాటు ఆటపాటలతో అహ్లాద కరమైన వాతావరణంలో, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో, నిపుణులైన ఉపాధ్యాయుల తో ఒత్తిడి లేని చదువు అందిం చబడుతుందని, పిల్లల మానసి క ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికా సానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటు న్నాయని, మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించి బడికి అవసరమైన వసతుల కల్పన కు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే త ప్పనిసరిగా బడి నిలబడుతుం దని తెలియజేశారు. పిల్లలకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుంది. తల్లిదండ్రులకు ఫీజుల భారం తగ్గుతుంది. కను క తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు భరోసా ఇ వ్వాలని చావ రవి పిలుపుని చ్చారు. కామేపల్లి మండలం లో పండితాపురం, కామేపల్లి, ముచ్చర్ల గ్రామాలలో ప్రచారం నిర్వ హించారు. ఈ ప్రచార జాతాలో సంఘం జిల్లా ప్రధాన కార్యద ర్శి పారుపల్లి నాగేశ్వరరావు, నాయకులు యం. నరసింహా రావు, నల్లమోతు శ్రీనివాసరా వు, జక్కుల వెంకటేశ్వర్లు, వే ఙు, ధర్మసోత్ నాగేశ్వరరావు, పినపాక. సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలకు అనుగుణంగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలి

**- పంచాయతీలలో నీటి సరఫరా సక్రమంగా ఉండాలి**

**- ఎంపీడీవో, ఎంపీఓ, ఎమ్మార్వో**

**కారేపల్లి మే 27 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు నిబంధనలు కనుగుణంగా పూర్తిచేయాలని ఎంపీడీవో జి సురేందర్ ఎమ్మార్వో సంపత్ కుమార్ ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ హౌసింగ్ ఏఈ డి నాగేంద్రబాబు లు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఇందిరమ్మ ఇల్లు మంచినీటి సరఫరా అంశాలపై పంచాయతీ కార్యదర్శులు సుతారి మేస్త్రీలు తో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం లబ్ధిదారులకు అందజేస్తున్న పైకంకు అనుగుణంగా ఇంటి నిర్మాణాలు పూర్తి జరిగేలా చూడాలని సుతారి మేస్త్రీలను కోరారు. నిరుపేద కుటుంబాలకు చేయూతనిచ్చే క్రమంలో మీ వంతు సహకారం ఉండాలని అన్నారు. అనవసర ఖర్చులు పెరగకుండా నిబంధనలకు అనుగుణంగానే నిర్మాణ పనులు ఉండాలన్నారు లబ్ధిదారులు అప్పులు చేయకుండా ప్రభుత్వం మంజూరు చేసే నిధులతోనే పూర్తిచేయాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న తరుణంలో మా గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు గ్రామాల్లో ఖాళీ స్థలాలను



గుర్తించడం చెత్తాచెదారాన్ని తొలగించే విధంగా పర్యవేక్షణ చేపట్టాలన్నారు. రహదారి మార్గాల్లో లో లెవెల్ బ్రిడ్జిలు గుర్తించి కొద్ది వరద ప్రభావం పెరిగిన రహదారులను మూసి వేసే విధంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలను గుర్తించడం ముందస్తుగా తీసుకోవాల్సి న చర్యలు ఉండాలన్నారు. అదే విధంగా వాగుల ఉధృతి ప్రవహిస్తున్న ప్రాంతాలను గుర్తించాలన్నారు ఎప్పటికప్పుడు మంచినీళ్ల ట్యాంకులను పరిశుభ్రం చేయడంతో పాటు క్లోరినేషన్ ప్రక్రియ ఉండాలన్నారు. మంచినీటి సరఫరా జరిగే పైపులైన్లలో లీ కేజీలు ఉండొద్దని వాటిని పరిశీలించాలని కార్యదర్శులకు సూచించారు. సరఫరా చేసే నీరు కలుషితం కాకుండా చూడాలన్నారు.

# కానిస్టేబుల్ బాలాజీకు సన్మానం

**తల్లాడ, మే 27, ప్రభాతవార్త**

ఇటీవల జిల్లా వ్యాప్తంగా కానిస్టేబుళ్ళ బదిలీల్లో భాగంగా తల్లాడ కానిస్టేబుల్ బాలాజీ బదిలీ అయిన నేపథ్యంలో మంగళవారం ఉదయం బహుజనా సేవాసమితి అధ్యక్షులు నారపోగు ప్రసాద్, వైరా మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి ఆధ్వర్యంలో సన్మానం జరగ్గా, లయన్స్ క్లబ్ చైర్మన్ బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో తల్లాడలోని వాలీబాల్ కోర్టు ప్రాంగణంలో క్రీడాకారులు బాలాజీను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ఎనిమిదేళ్ళుగా తల్లాడ పోలీస్‌స్టేషన్ లో పనిచేస్తున్న తాను బదిలీ అయిన సందర్భంగా ఇంతగా అభిమానిస్తున్నందుకు మండలానికి ఋణపడి ఉంటానని



భవిష్యత్తులో పదోన్నతి వస్తే తిరిగి తల్లాడకు వస్తానని అన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# ఏడాదిన్నరకు తల్లాడ ఎస్సై బదిలి

**తల్లాడ, మే 27, ప్రభాతవార్త :**



తల్లాడ ఎస్సై ఖమ్మం త్రిటౌన్‌కు బదిలీ కాగా, ఖమ్మం సిసిఎస్‌లో పనిచేస్తున్న ఎన్. వెంకట కృష్ణ తల్లాడ ఎస్సైగా రానున్నారు. జిల్లా వ్యాప్తంగా ఎనిమిది మంది ఎస్సైలను సిపి బదిలీ చేశారు. ఎన్నికల ముందు కొండలరావు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించి, 16 నెలల పాటు పనిచేశారు. రాజకీయంగా చైతన్యవంతమైన తల్లాడ మండలంలో ఎస్సై కఠినంగా పనిచేశారంటే దాని కంటే అందరిని సంతృప్తి పరిచారని చెప్పవచ్చు. గత రెండు నెలల నుండే ఎస్సై బదిలీ అవుతుందని వదంతులు రాగా, ఎట్టకేలకు ఎస్సై బదిలీ అయ్యారు. అయితే ఎస్సై ఐపిసి సెక్షన్లకు కేంద్రం వీడ్కోలు పలికి, బీఎల్ఎస్ చట్టాలను అమలుచేయగా వాటిపై జిల్లా వ్యాప్తంగా సిబ్బందికి శిక్షణ ఇవ్వడంలో సఫలీకృతులయ్యారు. ఈ మేరకు జిల్లా సిపి సునీల్‌దత్ ఎస్సైను బీఎల్ఎస్ చట్టాలపై అవగాహన పెంపొందించడంతో పాటు ఇటీవల వైరాలో జరిగిన వృద్ధ మహిళ కేసును ఛేధించడంలో కూడా వైరా ఏసిపి, సీఐలతో ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎస్సై కూడా సిపి క్యాష్ రివార్డు అందజేశారు.

# రైతులకు అందుబాటులో జిలుగులు, జనుములు

**- పంటల దిగుబడికి పచ్చి రొట్టె ఎరువులు వినియోగించండి**

**- మండల వ్యవసాయ అధికారి**



**కారేపల్లి మే 27 ప్రభాతవార్త :**

ఖరీఫ్ సీజన్లో పంటలు సాగు చేయు రైతులకు అందుబాటులో జిలుగులు జనుములు ఉన్నాయని పంటలు దిగుబడిక పచ్చిరొట్ట ఎరువులు వినియోగించాలని మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రైతులు ఆశించిన స్థాయిలో పంటలు దిగుబడులు పెరగాలంటే తప్పనిసరిగా పచ్చిరొట్ట ఎరువులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభం పొందే క్రమంలో ప్రతి రైతు పంట సాగుకు ముందు పచ్చి రొట్టె ఎరువు వేస్తే అధిక లాభాలు వస్తాయని పేర్కొన్నారు. మండలం లో వానకాలం 2025 సంవత్సరానికి గాను రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట ఎరువుల పంపిణీకి జిలుగులు 250 క్వింటాలు జనుము 50 క్వింటాలు అందుబాటులో ఉన్నాయన్నారు. జీలుగులు 30 కేజీల బస్తా పూర్తి ధర రూ. 4275 కాగా 50 శాతం సబ్సిడీపై రూ. 2137.5 లకు లభిస్తుందని అలానే జనుము 40 కేజీల బస్తా పూర్తి ధర రూ. 5020 కాగా 50 శాతం సబ్సిడీపై రూ. 2510 లకు లభిస్తుందని తెలియజేశారు. రైతులు తమ వెంట పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్ జిరాక్స్ తీసుకొని మాదారం, గేటు కారేపల్లి, కమలాపురం రైతులు ఏఈవో చంద్రకళ, ఫోన్ నెంబరు. 9281037126, ఉసిరికాయలపల్లి రైతులు ఏఈవో ప్రమీల ఫోన్ నెంబరు. 9281037130, కోమట్ల గూడెం, విశ్వనాథపల్లి రైతులు ఏఈవో మహేష్, ఫోన్ నెంబరు. 9281037127, సింగరేణి, పేరుపల్లి రైతులు ఏఈవో మున్ని, ఫోన్ నెంబరు. 9281037129, మాణిక్యారం, రేలకాయలపల్లి, బాజుమల్లాయిగూడెం రైతులు ఏఈవో నరేష్, ఫోన్ నెంబరు. 9281037128 సంప్రదించి కూపన్ తీసుకోవాలన్నారు. కారేపల్లి సొసైటీలో కూపన్ ఇచ్చి పచ్చిరొట్ట విత్తనాలకు పైకం చెల్లించి వాటిని తీసుకోవాలని ఏవో కోరారు.

## మండల, గ్రామ సమాఖ్యలు ఎన్నిక పూర్తి



**కల్లూరు, మే 27, (ప్రభాతవార్త):**
కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న స్వయం సహాయక సంఘ సభ్యులు గ్రామ సమైక్య అధ్యక్ష కార్యదర్శులను ఎన్నిక పూర్తి అయింది. గ్రామాల గ్రామ సమైక్యల అధ్యక్ష కార్యదర్శులు మండల సమైక్యను ఎన్నిక ప్రక్రియ ప్రత్యేక అధికారి రాజేష్, ఏపిఎం ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. గ్రామాల్లో గ్రామ సమాఖ్యలు బ్యాంకుల ద్వారా రుణాలు అందించడం వ్యాపార వ్యక్తిగత స్త్రీ నిధిరుణాలు బ్యాంకు లింకేజీ స్త్రీ నిధి స్వయం ఉపాధి జీవనోపాదులపై గ్రామాల్లో అవగాహన కల్పించిన అనంతరం మండల సమైక్యకు ప్రక్రియ పూర్తయినట్లు ఉపాధియ మండల సమైక్య ఉద్యోగ సిబ్బంది తెలిపారు. గత నెల రోజుల నుంచి ఈ ఎన్నిక ల ప్రక్రియ నేడు మండల సమైక్య ఎన్నిక పూర్తయినట్లు పేర్కొన్నారు. వీరి పదవీకాలం మూడు సంవత్సరాల పాటు పదవి కాలంలో ఉంటారని వారి పేర్కొన్నారు. అధ్యక్షులుగా ఎం రోజా (రఘునాథ గూడెం), కే నాగమ్మ కార్యదర్శి (ఎర్రబోయినపల్లి), జి ఉమారాణి, కోశాధికారి (బత్తులపల్లి) లతోపాటు మరో 12 మందిని కార్యవర్గ సభ్యులు ఎన్నిక జరిగినట్లు ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంజి జనార్ధన్, ఏపిఎం, సీసీలు, సమాఖ్యలు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్ పోయింది దొరికితే ఇవ్వగలరు

**పెనుబల్లి, (ప్రభాతవార్త), మే 27:**
మండల పరిధిలోని అడవిమల్లెల లకు చెందిన మారబోయిన.లక్ష్మి తన కళ్యాణ లక్ష్మి చెక్ పోయినది ఎవరికైనా దొరికితే ఇవ్వగలరని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసింది.తన కూతురు ఉమాదేవి వివాహం కాగా వచ్చిన చెక్ ను తనకు కల్లూరు నందు గల యూనియన్ బ్యాంకు ఖాతా నందు జమ చేయుటకు ఆటోలో వెళ్ళుతుండగా ఆటోలోని కవర్ పోయినది.పోయిన తన కవర్ ఎవరికైనా దొరికితే ఇవ్వగలరని వేడుకుంటుంది.




## 71వ రోజుకు చేరిన మజ్జిగ పంపిణీ

**కల్లూరు, మే 27, (ప్రభాతవార్త):**



వేసవిలో ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి సాంత్వన కలిగించాలనే సంకల్పంతో మంగళవారం వివాహ వార్షికోత్సవం జరుపుకుంటున్న కల్లూరు కు చెందిన ఆదర్శ దంపతులు (కల్లూరు, పావని మెడికల్స్ యజమాని) మార్త రామకృష్ణ గంగా ప్రవీణ దంపతులు కల్లూరు బస్టాండ్లో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు.ప్రయాణికుల తరపున, కల్లూరు మండల ప్రజల తరపున, టీం సత్తుపల్లి తరపున కల్లూరు పావని మెడికల్స్ యాజమాని మార్త రామకృష్ణ గంగా ప్రవీణ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇలాంటి వివాహ వార్షికోత్సవాలు మరెన్నో ఆనందంగా, సంతోషకరంగా జరుపుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటూ, మజ్జిగ దాతలకు, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు.

## సత్తేమ్మ గుడి దేవాలయం అభివృద్ధికి సహకరించండి...

### - కమిషనర్ను కలిసిన చైర్మన్ నరుకుల్లా...



**సత్తుపల్లి మే 27 (ప్రభాతవార్త) :**
సత్తుపల్లి మండలం కిష్టారం చెరుకుపల్లి గ్రామాల మధ్యలో ఏం చేసియున్న శ్రీ శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయం అభివృద్ధికి కృషి చేయాలని ఖమ్మం దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ వీరస్వామిని ఆలయ కమిటీ చైర్మన్ నరుకుల్ల అప్పారావు మంగళవారం ఖమ్మంలో కలిసి వినతి పత్రం అందించారు. కృష్టారం గ్రామపంచాయతీలో ఉన్నటువంటి శ్రీ శ్రీ సత్తెమ్మ తల్లి కనకదుర్గమ్మ తల్లి ఆలయ పనులు నిమిత్తం, ఆలయ పలు అభివృద్ధి కార్యక్రమాలపై సహకరించవలసిందిగా దేవాదాయ సహాయ కమిషనర్ వీరస్వామి ని కలిసి చర్చించి వెనుక పత్రం అందించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ నరుకుల్ల అప్పారావు మంగళవారం ప్రభాతవార్తకు తెలిపారు. ఆయనతోపాటు ఆలయ అర్చక పూజారులు ఆకుల నరసింహారావు కొంగల రాంబాబు పంచాయతీ సెక్రెటరీ ఎంవి రమణ ఉన్నారు.

## భూణోత్ మదన్ లాల్ ఆకస్మిక మృతి పట్ల నాయకుల సంతాపం

**కల్లూరు, మే 27, (ప్రభాతవార్త):**



వైరా మాజీ శాసన సభ్యులు భూణోత్ మదన్ లాల్ ఆకస్మిక మృతి పట్ల కల్లూరు మండల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి నివాస గృహానికి వెళ్లి మదన్ లాల్ పార్థీవ దేహానికి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో కల్లూరు మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్, పోచవరం సొసైటీ చైర్మన్ నర్వనేని అంజయ్య, బి ఆర్ ఎస్ నాయకులు పుసునూరి శ్రీను తదితరులు ఉన్నారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు సీఎం సహాయ నిధి...

### - చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే...



**సత్తుపల్లి మే 27 (ప్రభాతవార్త) :**
ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకునేందుకే సీఎం సహాయ నిధి పథకం ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం సత్తుపల్లి, వేంసూరు,పెనుబల్లి మండలాలకి సంబంధించి 14,36,500/ విలువగల సీయంఆర్ఎఫ్ చెక్కులు లబ్దిదారులకు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని వారు వివిధ రకాల వ్యాధులు సోకి కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆపదలో ఉన్న వారిని ఆదుకోనేందుకే సీఎం సహాయ నిధి ఎంతగానో దోహదపడుతోందని ఎమ్మెల్యే అన్నారు..ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఎండి కమల్ పాషా మానుకోట ప్రసాదు వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, పెనుబల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వంది వెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పండిట్ జవహర్ లాల్ నెహ్రూకి నివాళులు

**పెనుబల్లి, మే 27,(ప్రభాతవార్త):**



స్వతంత్ర భారతదేశ ప్రథమ ప్రధాన మంత్రి, భారతరత్న,జవహర్లాల్ నెహ్రూ వర్ధంతిని మంగళవారం పెనుబల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వీఎం బంజర రింగ్ సెంటర్లో లో గల గాంధీ విగ్రహం వద్ద నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 1947 భారత దేశం స్వాతంత్రం పొందిన అనంతరం16 సంవత్సరాలు భారతదేశ ప్రధానమంత్రిగా సేవలు చేశారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సైన్స్ అండ్ టెక్నాలజీని నెహ్రూ ప్రోత్సహించారు. పండిట్ జవహర్లాల్ నెహ్రూ గొప్ప రాజనీతిజ్ఞుడని, రచయితని, స్వతంత్ర భారతదేశ పురోగతికి దేశ మొదటి ప్రధానమంత్రిగా నెహ్రూ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, కీసరి శ్రీనివాస్ రెడ్డి, రాజబోయిన కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, ఈడ కమలాకర్, మేకతొట్టి కాంతయ్య, షేక్ బాషా, గోగినేని రమేష్, మల్లెల రాజా, చిలక బత్తుల చెన్నారావు, వంగ వెంకటేశ్వర్లు, బల్లి కాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాలపై రక్షణ చర్యలు తీసుకోండి

### - సిబ్బందికి అవగాహన కల్పించిన ఏఈ కావ్య



**సత్తుపల్లి మే 27 (ప్రభాతవార్త) :**
ప్రస్తుత వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున గ్రామాల్లో మరియు పొలాల్లో విద్యుత్తు పనులు విషయంలో సిబ్బంది ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సత్తుపల్లి మండల గంగారం విద్యుత్తు ఏఈ ఏ కావ్య సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు. మండల పరిధిలోని గంగారం విద్యుత్ సబ్ స్టేషన్ లో మంగళవారం విద్యుత్ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో రానున్న కాలంలో విద్యుత్ పట్ల ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన రక్షణ చర్యలు గురించి సిబ్బందికి ఆమె వివరించారు. ఈ అనంతరం ఏఈ కావ్య విద్యుత్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్లు పుల్లారావు, రామారావు, లైన్మెన్ లక్ష్మీనారాయణ, జూనియర్ లైన్మెన్ సురేంద్ర, సబ్ స్టేషన్ ఆపరేటర్ రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# సిరిసిల్లలో కేటీఆర్ ఆఫీస్‌పై దాడీ ప్రజాస్వామ్యంలో దారుణం.!

**- బీఆర్ఎస్ నాయకులు రంగాపురం బాలకృష్ణ గౌడ్**

**తిరుమలాయపాలెం, మే 27 (ప్రభాతవార్త):**



సోమవారం సిరిసిల్లలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంప్ కార్యాలయంలో, కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలంటూ వచ్చి దాడికి తెగబడ్డ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ నాయకులు రంగాపురం బాలకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సిరిసిల్లలో కేటీఆర్ కార్యాలయంపై జరిగిన ఘటన ప్రజాస్వామ్య వ్యతిరేకమని, ఈ దుశ్చర్యను అడ్డుకునేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులపై పోలీసుల లాఠీ ఛార్జ్ దారుణమైన చర్య అని, ఇది పోలీసులు నియంత్రణ కోల్పోయిన సంకేతం మాత్రమే కాదు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ముప్పు తెస్తోందన్నారు. పోలీసు అన్నలారా మీరు తెలంగాణ మట్టిలో పుట్టినవారు. మీ కుటుంబాల కష్టాలు, బాధలు మీరు మరిచిపోవద్దని, అధికారుల ఆదేశాల పేరిట సత్యం పక్కకు నెట్టి, అన్యాయానికి బానిసలవుతున్నదే బాధాకరం అని తెలిపారు. కేటీఆర్ క్యాంప్ కార్యాలయంలో ఎవరి ఫోటో పెడతామన్నది వ్యక్తిగత, రాజకీయ నిర్ణయం. ప్రజాస్వామ్యంలో ఇది హక్కు. దానిపై అడ్డంగా దాడులు చేయడం, పోలీసులే తిట్లు మాట్లాడడం, నాయకులను బూతులు తిట్టిస్తూ చితకబాదడం సభ్యసమాజం తలదించుకునే పని అన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జన్యానికి నిదర్శనమని, ఈ కుట్ర రాజకీయాలకు, రాజ్యాంగం తాళాలు వేసేది కాదనీ, ఇందుకు కాంగ్రెస్ పార్టీ తప్పక మూల్యం చెల్లించాల్సిందే అని అన్నారు.

# దొంగల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.!

**- ఇప్పటికే మండలంలోని జరిగిన చోరీలను చేదించాం**

**- మరి కొన్ని చేదించాల్సి ఉది.!**

**- ఎస్సై కూచిపూడి జగదీష్**

**తిరుమలాయపాలెం, మే 27 (ప్రభాతవార్త):**



వేసవి కాలం కావడం వల్ల దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందనీ,కావున రైతులు, వ్యాపారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కూచిపూడి జగదీష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతుల వ్యవసాయ భూముల వద్ద, లిఫ్ట్ బావుల వద్ద ఉన్నమోటర్లు, ట్రాన్స్ఫ ర్మర్ల వద్ద దొంగలు బోర్లు, బావుల వద్ద ఉన్న మోటర్లు, ట్రాన్స్ఫర్మర్లలోనే కాపర్ వైర్లు చోరీ చేసే అవకాశం ఉంటుందని అన్నారు. కాబట్టి స్థానిక రైతులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి, తమ వ్యవసాయ మోటర్లు, విద్యుత్ వైర్లు ఇతర పరికరాలు భద్రప రుచుకోవాలని, కేవలం వెయ్యి రూపాయలు ఖరీదు చేసే జిపిఎస్ మోటర్ ట్రాకర్ ఉంటుందని, రైతులు మోటార్లకు అది అమర్చుకుంటే, ట్రాకర్ ద్వారా దొంగలను సులభంగా గుర్తించవచ్చునని అన్నారు. అదేవిధంగా వ్యాపారస్తులు, ప్రజలు తమ వ్యాపార సంస్థల్లో, తమ నివాసాలలో ఉన్న విలువైన వస్తువులను భద్రపరుచుకోవాలన్నారు. వేసవి సెలవుల్లో ఊరు ప్రయాణాలు చేసే వారు, ఆరు బయట నిద్రించేవారు తమ యొక్క నగదును, బంగారం, వెండి ఇతర విలువైన వస్తువులను జాగ్రత్తపరచుకోవాలని ఆయన సూచించారు. ఇప్పటికే మండలంలో కొన్ని చోరీలు జరిగాయని, వాటిని చేదించే పనిలో ఉన్నామని తెలిపారు. రైతులు వరి కొయ్యలను, మరియు ఇతర పంటలకు నిప్పు పెట్టొద్దని, నిప్పు పెట్టడంతో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. రైతులు మేతకు పశువులను వదిలిపెట్టడం వల్ల అవి దొంగలించబడే అవకాశం ఉందని, రహదారులపై ప్రమాదాలు జరిగి కొన్ని మరణించాయని, రైతులు పశువులను రాత్రి వేళలో మేతకు వదల వద్దని వారు సూచించారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఉన్నం

**నేలకొండపల్లి, మే 27 ప్రభాతవార్తః**



రాజేశ్వరపురం గ్రామంకు చెందిన బిఆర్ఎస్ నాయకుడు జటంగి వెంకటేశ్వర్లు మాతృవియోగంకు గురైనారు. జటంగి వెంకటేశ్వర్లు తల్లిగారైన జటంగి యలమంచమ్మ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సమాచారం తెల్సిన వెంటనే నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మృతురాలు యలమంచమ్మ భౌతికకాయంను సందర్శించి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మరికంటి రేణుబాబు, కందాళ యూత్ అధ్యక్షుడు దాసరి ఉదయ్, మండల బిఆర్ఎస్ నాయకులు చాగంటి మధుసూదన్‌రావు, దండా రంగయ్య, బోనగిరి కిరణ్, కోదాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడుల్లో పిల్లల నమోదు పెంచుదాం

**- సర్కారు బడిని బలోపేతం చేద్దాం**

**- టీఎస్ యుటిఎఫ్ పిలుపు**

**సింగరేణి మే 28 ప్రభాతవార్త :**





ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు , సర్కారు బడిని బలోపేతం చేద్దామని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రధాన పారుపల్లి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచాలనే లక్ష్యంతో చేపట్టిన ప్రజా జాత మంగళవారం సింగరేణి మండల కేంద్రానికి చేరుకుంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలపై నమ్మకంతో విద్యార్థులను చేర్పించాలని వారు కోరారు.గ్రామాల్లోని పిల్లలను వారి తల్లిదండ్రులు ఊరిలోని పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని సూచించారు.ఆర్థిక భారం తగ్గించుకుందామని, ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని,కంప్యూటర్ విద్యాబోధన జరుగుతుందని వారు తెలియజేశారు.జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావుమాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా ఉదయం అల్పాహారం మధ్యాహ్న భోజనం, రాగి జావా, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు.ప్రచార జాత కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.సురేష్, కామేపల్లి మండల అధ్యక్షులు నల్లమోతు శ్రీనివాసరావు, సింగరేణి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.మంగీలాల్,కృష్ణారావు మండల నాయకులు సంతు లాల్ ఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# పేద ప్రజల సంక్షేమం కోరే ఇందిరమ్మ ప్రభుత్వం

**-ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి**

**నేలకొండపల్లి, మే 27 ప్రభాతవార్తః**



నిరంతరం పేద ప్రజల సం క్షేమం, అభివృద్ధి కోరుతూ పని చేసేదే రాష్ట్ర కాంగ్రెస్ ఇందిరమ్మ ప్రభుత్వమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రజలు అందరూ సంతోషంగా ఉన్నారని ఆయన చెప్పారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధేశాల మేరకు మంగళవారం చెరువుమాదారం గ్రామం లోని రైతు వేదిక నందు నిరుపేద లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలను ఆయన పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వంలో పేద ప్రజలు సొంతింటి కల నెరవేరుతున్నదని ఆయన అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నదని ఆయన చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని ఆయన చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపిడివో యం.యర్రయ్య, ఆర్ఐ ఆలస్యం మధుసూదన్‌రావు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, కొర్లకుంట నాగేశ్వరరావు, నంబూరి రామారావు, తుమ్మ ధనమూర్తి, ఈవూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలో ఫోటో స్టూడియోల బంద్ ప్రశాంతం

**నేలకొండపల్లి, మే 27 ప్రభాతవార్తః**



ఫోటో, వీడియోగ్రాఫర్స్ వృత్తిదారుల సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా ఫోటో,వీడియోగ్రాఫర్స్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం నేలకొండపల్లి నందు ఫోటో,వీడియోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫోటో స్టూడియోల బంద్ ప్రశాంతంగా నిర్వహించారు. ప్రధానంగా ఫోటోగ్రఫీ వృత్తిలో ఎదురవుతున్న సమస్యలు, వృత్తి విలువలను కాపాడుకోవడం, ఆర్థిక పరిస్థితులు తదితర సమస్యల పరిష్కారం కోసమే ఫోటో స్టూడియోల బంద్ నిర్వహిస్తున్నట్లు ఆసంఘం నాయకులు చెప్పారు. ఈ బంద్‌ను పురస్కరించుకుని గ్రామంలో వారు ప్లేకార్డుల ప్రదర్శన జరిపారు. ఈ కార్యక్రమం లో ఫోటో, వీడియోగ్రాఫర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, నేలకొండపల్లి మండల ఫోటో, వీడియోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడు గొలుసు ఆంజనేయులు, కోశాధికారి వల్లాల ఉపేందర్, సంఘం నాయకులు దండా సత్యనారాయణ, రామగిరి రవి, కొత్తకొండ వెంకటేశ్వర్లు, షేక్.మౌలానా, జెర్రిపోతుల అంజని తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయం ఘనం... అభివృద్ధి శూన్యం

**మేజర్ పంచాయతిలో తిష్టవేసిన కష్టాలు**

**ఎక్కడి సమస్యలు అక్కడే..**

**పారిశుద్ధ్య పనులపై పట్టింపు ఏది..?**

**సీజన్ సమీపించినా పట్టింపు లేని తనం**

**ప్రధాన రహదారిపై దుర్వాసన**

**చిరువ్యాపారుల అగచాట్లు**

**ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజలు**

**వ్యాపారుల కష్టాలు పట్టని పంచాయతీ అధికారులు..**

**ఇంచార్జీ ఇవోతో ముందుకు సాగని పనులు..?**

**పేరుకే స్పెషల్ ఆఫీసర్..?**






చర్ల : ( ప్రభాతవార్త )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వారపు సంతలలో చర్ల సంతకు ఓ ప్రత్యేకత ఉంది.ఎన్నో ఏళ్లుగా ప్రతి ఆదివారం జరిగే సంత మార్కెట్ ఉమ్మడి జిల్లాలోనే పెద్దది. ఒరిస్సా ఆంధ్ర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో చిరు వ్యాపారాలు వచ్చి చిన్న చిన్న షాపులు ఏర్పాటు చేసుకొని వ్యాపారం నిర్వహిస్తారు.సరిహద్దు చత్తీస్‌గఢ్ నుండి వందల సంఖ్యలో ఆదివాసీలు ఇక్కడ జరిగే వారపు సంతకు అధిక సంఖ్యలో వచ్చి తమకు అవసరమైన నిత్యవసర వస్తువులు కొనుగోలు చేస్తుంటారు.ఇలా దశాబ్దాల పాటు అదివాసీలకు సంతే జీవనాధారం.వారపు సంతలో కోటి రూపాయల పైనే వ్యాపార లావాదేవీలు జరుగుతాయి ఇంతటి ప్రాముఖ్యత కలిగిన సంత ద్వారా పంచాయతీ ఆదాయం సంవృద్ధిగా వస్తున్నా అభివృద్ధి మాత్రం శూన్యంగా కనిపిస్తుంది. ప్రభుత్వ అధికారులు పదవి కాలంలో ఉన్న పాలక వర్గ పక్షాలు పట్టించుకోకపోడంతో నానాటికీ సంత మార్కెట్ పై నీలినీడలు కమ్ముకొంటున్నారు.

### మేజర్ తిష్టవేసిన సమస్యలు

మేజర్ పంచాయతీ కి ఎంతో ఘనమైన చరిత్ర ఉంది. పంచాయతీ ద్వారా ఆదాయం వస్తున్న అభివృద్ధి కి మాత్రం ఆమడదూరంలో ఉంటుంది. ప్రధానం పాలక మండలి ఉన్న సమయంలో పంచాయతీ అభివృద్ధికి కృషిచేస్తామని వాగ్ధానాలు పలికిన పలువురు సర్పంచ్ లు తమ వ్యక్తి గత ప్రయోజనాలు తప్పా ప్రజా శ్రేయెస్సు కోసం పని చేసిన దాఖలాలు లేవనే చెప్పవచ్చును. గత బిఆర్ ఎస్ ప్రభుత్వంలో పంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ గా పనిచేసిన వ్యక్తులు పదవిలో ఉండగా మండల పరిధిలోని ఆయిల్ బంక్ నుండి పాత చర్ల వరకు గాంధీ బొమ్మ సెంటర్ నుండి అంబే ద్కర్ సెంటర్ వరకు ప్రధాన రహదారికి మద్య లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని వాగ్ధా నాలు చేసారు.సంత మార్కెట్ అభివృద్ధి కి పశు వుల సంత చిరు వ్యాపారుల కోసం ప్రత్యేక మార్కెట్‌లను ఏర్పాటు చేస్తామని హామీలు గుప్పించారు.ఐదేళ్ల పదవి కాలంలో పంచాయతీ అభివృద్ధి మాట అటుంచితే వాళ్లు అభివృద్ధి చెందారే తప్ప పంచాయతీ అభివృద్ధికి ఏమాత్రం కృషిచేసిన ధాఖలాలు లేవని విమర్శలు ఉన్నాయి.

### ఎక్కడి సమస్యలు అక్కడే..

మేజర్ పంచాయతీ లో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్టవేసాయి.వర్షాకాల సీజన్ దాదాపు ప్రారంభమైంది.ఇప్పటికే అడపాదడపా వర్షాలు కురుస్తున్నాయి.సీజన్ ప్రారంభం అవ్వకముందే పంచాయతీలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పారిశుద్ధ్య పనులు ముమ్మరం చెయ్యాల్సి ఉంది కానీ నేటికి అటువంటి పనులపై దృష్టి పెట్టిన దాఖలాలు కనిపించకపోవడం గమనార్హం ప్రధాన కూడళ్లలో డ్రెయినేజీలు చెత్తా చెదారంతో నిండి దుర్వాసన వెదజల్లుతుంది.అయినా ఏ మాత్రం పట్టింపులేని తనంగా పంచాయతీ అధికారులు పాలన సాగిస్తున్నారు. ఎండకాలం సీజన్ లో అడపాదడపా పడే కొద్దిపాటి వర్షాలకు ప్రధాన రహదారులై నీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతుంది అంటే సీజన్ లో పరిస్థితి ఎలా ఉంటుందో అర్ధం అవుతుంది.మరోవైపు వ్యాపారులు ప్రధాన రహదారులను అక్రమించి షాపుల నిర్మాణాలు చేపట్టడంతో ప్రయాణికులు వాహనదారులు పాదచారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ప్రజల ఇబ్బందులపై పంచాయతీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు వెళ్లినా పట్టించుకున్న దఖాలాలు లేవు ఇదేమని అడిగితే నానారకాల కారణాలు చెప్పి కాలం వెళ్లదీస్తున్నారని విమర్శలు ఉన్నాయి.

### ఇంచార్జీ సెక్రటరీతో ముందుకు సాగని పనులు

జిల్లా లో అతిపెద్ద పంచాయతీ లలో చర్ల మేజర్ పంచాయతీ ఒకటి.ఈ పంచాయతీ గతంలో ఈవో ( ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ) స్థాయి అధికారి నియమించేవారు.గత కొన్ని సంవత్సరాలుగా పంచాయతీ సెక్రటరీ లను నియమించడంతో పాలన పడకేసింది..మేజర్ పనులపై పలుమార్లు పంచాయతీ ప్రజలు ఇంచార్జీ సెక్రటరీ అడగ్గా పంచాయతీ లో నిధులు లెవ్వని ప్రభుత్వం పంచాయతీ అభివృద్ధికి నిధులు కేటాయించడం లేదని సమాదానం ఇస్తున్నట్లు తెలిసింది..ఇదే మని అడిగితే నీను ఇంచార్జీ మాత్రమే డబ్బులు నీనెక్కడ నుండి తెచ్చి పెట్టాలని అంటున్నట్లు తెలిసింది.

### పేరుకే స్పెషల్ ఆఫీసర్...?

మేజర్ పంచాయతీ పాలక మండలి ముగిసి సుమారు రెండేళ్లు పూర్తికావస్తున్నా ఎన్నికలు జరగకపొవడంతో పంచాయతీ పాలన మరింత పడకేసింది.పాలక మండలి ముగిసిన తర్వాత ప్రభుత్వం స్పెషల్ ఆపీసర్లను నియమించింది. పంచాయతిని అభివృద్ధి పధంలో నడిపించాల్సిన స్పెషల్ ఆఫీసర్ పేరుకే స్పెషల్ ఆఫీసర్ అన్నవిధంగా అన్నవిధంగా ఉంది ఆయన పర్యవేక్షణ... పలు సమస్యలపై పంచాయితీ కి వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన పంచాయతీ సెక్రటరీ వ్యక్తిగత పనులకే ప్రధాన్యత ఇస్తూ ఆయన ఆఫీస్ కి ఎప్పుడు వస్తారో వెళ్తారో తెలియడం లేదని మేజర్ ప్రజలు ఆరోపిస్తున్నారు.

## మరణమా...శరణమా మీరే తేల్చుకోండి..?

**-లొంగిపోతే బ్రతికిపోతారు లేదంటే..**

**-కేశవరావులాగే ప్రాణాలు కొల్పోవాల్సి వస్తుంది**

**-బస్తర్ ఐజి సుందర్ రాజ్ ఘాటైన హెచ్చరికలు**

చర్ల , మే 27, ( ప్రభాతవార్త ) :



మావోయిస్టు అగ్రనా యకులు తమ ప్రాణాలు కాపాడుకోవాలంటే లొంగి పొవాలని లేదంటే మరణం తప్పదని కాదని అలాగే దండకారణ్యంలో ఉంటే మీ ప్రాణాలు పోవడం ఖాయం అని, నంబాల కేశవరావు ఆలియాస్ బసవరాజు కి పట్టిన గతే పడుతుందని బస్తర్ ఐ జి సుందర్ రాజ్ మావోయిస్టులకు ఘాటైన హెచ్చరికలు జారీ చేసారు. మావోయిస్టు అగ్రనేతలైన సోను, హిడ్మా, సుజాత, కె.రామచంద్ర రెడ్డి, దేవా లేదా ఏ కమిటీ సభ్యుడు అయినా సరే వారికి ఇదే చివరి అవకాశం అని అన్నారు.మీరు అజ్ఞాతాన్ని వీడి తమ ప్రాణాలను కాపాడుకోవాలనుకుంటే హింసను ఆయుధాలను వదిలివేసి లొంగిపోవడానికి సిద్ధం కావాలని అన్నారు. లేదంటే అతి త్వరలో ఇతర మావోయిస్టుల మాదిరిగానే భయంకరమైన ముగింపును ఎదుర్కొక తప్పదని హెచ్చరించారు.బసవరాజు మృతి తర్వాత తుది శ్వాస విడిచేందుకు మీరు సిద్దంగా ఉండాలని అన్నారు.

## పదవ తరగతి సప్లిమెంటరీ పరిక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- 1367 మంది విద్యార్థులు... 5 పరీక్షా కేంద్రాలు**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 27 – ప్రభాతవార్త:

పదవతరగతి సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణం లో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్ అధికారులను ఆదేశించారు మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 3 వ తారీకు నుండి 13 వ తారీకు వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరిగే 10వ తరగతి పరీక్షల నిర్వహణలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 05 పరీక్షా కేంద్రాల్లో 1367 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించడం కోసం కోసం 05 గురు చీఫ్ సూపర్ ఇండెంట్లు, 05 గురు డిపార్ట్ మెంటల్ అధికారులు, 2 ఫ్లైయింగ్ స్క్వాడ్స్, 5 సిట్టింగ్ స్క్వాడ్స్, 50 మంది ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్, జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలన్నారు. విద్యార్థులు ముందురోజే తమ పరీక్షా కేంద్రాన్ని గుర్తించాలని, పరీక్ష జరిగే రోజు ఒకగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెస్ అనుమతి వెదన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి. యం. వెంకటేశ్వరచారి, వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్ విద్యుత్, పోస్టల్, మున్సిపల్ పంచాయతీ శాఖ, అధికారులు, సంభంధిత అధికారులు పాల్గొన్నారు.


## అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలవండి

**-మెరుగైన పునరావాసం కల్పిస్తాం**

**-సుక్మా జిల్లాలో 18 మంది మావోయిస్టులు లొంగుబాటు**

**-వారిపై రూ.39లక్షల రివార్డు**

**-వివరాలు వెల్లడించిన సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్‌చవాన్**



చర్ల, ప్రభాతవార్త :

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో మంగళవారం 18 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఒక మహిళా మావోయిస్టు ఉన్నారు. వీరిపై రూ.39లక్షల రివార్డు ఉందని సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్‌చవాన్ తెలిపారు. ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం పునరావాస విధానం నియాద్ నెల్లనార్ పథకం ద్వారా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో ఆదివాసీలకు నక్సలిజంలో ఉండడం వల్ల జరిగే నష్టాన్ని వివరిస్తూ వారి జీవనానికి మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తుంది. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు ఆకర్షితులై వీరందరూ లొంగిపోయినట్లు ఎస్పీ తెలిపారు. లొంగిపోయిన ఒక్కొక్కరికి నక్సల్స్ సహాయం కింద రూ.50వేల ప్రోత్సాహక నగదును అందిస్తున్నామని వీరి జీవనానికి ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం, పోలీసులు భరోసా కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. లొంగిపోయిన వారిలో మడకం అయితా (పీఎల్‌జీఏ బెటాలియన్ 01, పీపీసీఎన్ హెడ్‌క్వార్టర్స్ కంపెనీ 3, లాటూన్ నెంబర్ 2, సెక్షన్ బీలో పనిచేస్తున్నాడని, ఇతనిపై రూ.8లక్షల రివార్డు ఉందన్నారు), భాస్కర్ అలియాస్ బోగం లక్కా (సూర్పన్‌గూడ) చింతల్నార్ పోలీసుస్టేషన్ పరిధికి చెందిన ఈయన పీఎల్‌జీఏ బెటాలియన్ 01, లాటూన్ నెంబర్ 3, సెక్షన్ ఏ పార్టీ సభ్యుడు మరియు నక్సల్స్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్‌లో పనిచేస్తున్నాడని, ఇతనిపై రూ.8లక్షల రివార్డు ఉందన్నారు.

మడకం అలియాస్ కలుముదేవే (ఏసీఎం సౌత్‌బస్తర్ డివిజన్ తెలర్ థీం కమాండర్ (ఏరియా కమిటీ మెంబర్) రూ.5లక్షల రివార్డు ఉందన్నారు. లక్ష్మణ్ అలియాస్ మాజీ చెన్నూ (ఏరియా కమిటీ మెంబర్) రివార్డు రూ.1లక్షలు, హేమల మంగులు, కుంజం భీమా, మడకం భీమా, ముచికి మంగ, కొర్సా సంతోష్, వెత్తి బండి, సోయం హింగా, మాద్వి మున్నా, మాద్వి గంగా, పదం సుకలు, దోడి మంగులు, తదితరులు ఉన్నారని, వీరందరికి ప్రభుత్వ పరంగా రావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వీరి జీవనానికి ఎటువంటి అడ్డంకులు రాకుండా చూసుకుంటామని అన్నారు.

ఈ సమావేశంలో డీఐజీ సురేష్‌సింగ్‌పాయల్, సెకండింగ్ కమాండెంట్ పురుషోత్తం కుమార్, 80వ బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ (జగదల్పూర్) శ్రీఅనురాగ్‌రాజ్ 219 బెటాలియన్ కమాండెంట్ అభిషేక్ వర్మ, జగదల్పూర్ డిప్యూటీ కమాండెంట్ అమర్జీద్ గుప్తా, 203 కోబ్రా బెటాలియన్ ఇన్స్‌పెక్టర్ సురేంద్రసర్కీ, సీఆర్‌పీఎఫ్ 212 బెటలియన్, ఇన్స్‌పెక్టర్ అజీజ్‌సింగ్, సమక్షంలో వీరందరూ లొంగిపోయారు.